# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము

## (లఘు వివరణము)

వివరణ

శ్రీమాన్ డా॥ యస్.టి.వి. రాజగోపాలాచార్యులు
శ్రీమాన్ యస్.వి. రంగాచార్యులు
శ్రీమాన్ తట్టా శ్రీరంగమన్నారు

ప్రచురణకర్త
సముద్రాల శ్రీనివాస్

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము
(లఘు వివరణము)

ప్రచురణకర్త : సముద్రాల శ్రీనివాస్

ప్రథమ ప్రచురణ : 05-08-2005

కాపీలు : 500

*DTP & PRINTED BY*

**SUNDAR GRAPHICS**
7-1-307/14/F/29, Jaya Prakash Nagar,
Sanathnagar, Hyderabad - 500 018.
PHONE : 09391030025

# స్మృతి చిహ్నము

## శ్రీమతి సముద్రాల వేంకట శేష పద్మావతి గారు

**మచిలీపట్టణం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్**



**ఆచార్య తిరువడిగళ్ ది. 31-10-1999**

సముద్రాల వేంకట శేష పద్మావతిగారు మచిలీపట్టణం, కృష్ణాజిల్లాలో జన్మించారు. వీరి వివాహం సముద్రాల వేంకట అప్పలాచార్యులు గారితో అయినది. పద్మావతిగారు తమ నిరాడంబర జీవన సరళిలో, సదా శ్రీమన్నారాయణ నామ సంకీర్తన ప్రాయమై నిలిచారు. ఈ పుస్తక ప్రచురణకర్త అయిన సముద్రాల శ్రీనివాస్‌ను చేరదీసి, దత్తత చేసికొని విద్యాబుద్ధులు నేర్పించారు. ఇంకా ఎందరెందరికో శక్తివంచన లేకుండా తమ సహాయాన్ని అందిస్తూనే వచ్చారు. వారు ది. 31-10-1999న ఆచార్య తిరువడిగళ్ చేరినారు. వారికి శ్రీమన్నారాయణ దివ్య సన్నిధిలో సకల కైంకర్యములు చేసుకొనే భాగ్యం కలిగించాలని ప్రార్థిస్తున్నాను. ఈ చిన్ని పుస్తకమును వారి స్మృతి చిహ్నంగా భక్తులకు ఉచితంగా అందచేస్తున్నాము.

ప్రచురణకర్త

హరి నామములే అన్ని మంత్రమ్ములు
హరి హరి హరి హరి
హరియనవో మనసా!

–అన్నమయ్య

**డాక్టర్ యస్.టి.వి.రాజగోపాలాచార్యులు**
ఎం.ఏ.పి.హెచ్.డి. ఆంధ్రోపన్యాసకులు
కస్తూరి ప్రభుత్వ జూనియర్ కళాశాల
భీమవరం - 534202

శ్రీమతే రామానుజాయనమః

# అభినందన చందనం

ఏది సకల ధర్మములకు మూలము? ఏ పరమాత్ముని సేవించినచో సమస్త శుభములు కలుగును? ఏ పురుషోత్తముని పూజించినచో జన్మమృత్యుజరావ్యాధి భయాలు తొలగిపోవును? అని ప్రశ్నించిన ధర్మరాజునకు సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే శ్రోతకాగా, శరతల్పమున పడియున్న భీష్మపితామహుడు అనుగ్రహించిన సమాధానమే శ్రీవిష్ణుసహస్రనామ దివ్యస్తోత్ర మహా మంత్రరాజము.

విషయవాంఛలతో మనశ్శాంతికి దూరమై భౌతికసుఖ ప్రభంజనంలో కొట్టుకుపోతూ ఉన్న నేటి మానవునకు లభించే ఔషధరాజమీ సహస్రనామ స్తోత్రము. ఇందలి ఒక్కొక్కనామము ఒక్కొక్క మహా మంత్రము. భవరోగనివారణ వైద్యుడు శ్రీమన్నారాయణుడే, "వైద్యోనారాయణో హరిః" అని కదా ఆర్యోక్తి! భీష్మాచార్యుడు నిమిత్తమాత్రుడే. భారతీయులకే కాదు, సకలమానవకోటికి భారత సముద్ర గర్భమున లభించిన అమూల్యరత్నము విష్ణుసహస్రనామ స్తోత్రము.

అంతటి మహిమాన్వితమైన ఈ స్తోత్రమును ఎందరెందరో వదాన్యులు అచ్చొత్తించి భక్తులకు అందించి తృప్తాత్ములగు చున్నారు. అట్టితరుణుల వరుసలో మాతృభక్తి తత్పరుడై, కృతజ్ఞతాపద కేతనుడైన శ్రీమాన్ సముద్రాల శ్రీనివాస్‌గారు తమతల్లిగారి దివ్య స్మృతిదీపికగా భక్తులకు అందిస్తున్న చిరుకానుకయే లఘువివరణాత్మకమైన ఈ గ్రంథము. మూలపదజాలము వ్యాసమునీంద్రులది, వివరణపదజాల సంకలనము అటనట పరాశర భట్టారకులగుపించుటచే ఈ గ్రంథము విశిష్టతను సంతరించుకొనినది.

శ్రీమదవ్యయ పురుషోత్తముడైన శ్రీమన్నారాయణుడే శ్రీమాన్ సముద్రాల శ్రీనివాసుని మాతృశ్రీ దివ్యాత్మకు నిత్యసాయుజ్యపరమానందములనుగ్రహించ ప్రార్థిస్తూ శ్రీనివాసుని సత్సంస్కార సౌరభాన్ని అభినందిస్తున్నాను.

ఇతి శమ్

భీమవరం — బుధజనవిధేయః
ది. 26-12-2000 — రాజగోపాలాచార్యదాసః

# ముందు మాట

శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము (లఘు వివరణము) అను ఈ చిన్నపుస్తకము నామార్థములు క్లుప్తంగా తెలుపుటకు ఉద్దేశించి ప్రచురణ చేయబడినది. అర్థ వివరణ మనకందుబాటులో ఉన్న పుస్తకాల నుండి గ్రహించి కూరిస్తే, దానికి జీవం పోసి, తనదైన మృదు మధుర శైలిలో మలచినది శ్రీమాన్ డా. యస్.టి.వి.రాజగోపాలాచార్యులుగారు.

పద అర్థములను వీలైనంత క్లుప్తంగా సరైన అర్థాన్ని ఇవ్వడంలో సహకరించిన శ్రీమాన్ సముద్రాల వేంకట రంగాచార్యులు (Retd. C.T.O. Vijayawada) గారికి, శ్రీమాన్ తట్టాశ్రీరంగమన్నారు (Delhi) గారికి, నా హృదయపూర్వక ధన్యవాదములు. ప్రచురణలో నాకు సహకరించిన నా భార్య చి..సౌ.. సముద్రాల లక్ష్మికి నా అభినందనలు.

ఈ పుస్తక ప్రచురణలో అచ్చు తప్పులు ఏమైనా ఉంటే పాఠకులు మన్నించ ప్రార్థన. అట్టి తప్పులు, సూచనలు ఈ క్రింది అడ్రస్‌కు తెలియ పరిస్తే, తప్పక పునఃప్రచురణలో సరిదిద్దుతాము.

నామాలను alphabetical order లో చివర INDEX గా ప్రచురించాము. దీనివలన, నామాలను తేలికగా గుర్తించి, దాని అర్థము ఎక్కడ ఉన్నదో తెలిసికొనే వీలు ఉంటుంది.

సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు

ఇట్లు,

**సముద్రాల శ్రీనివాస్**
310, ఫాన్సీ అపార్ట్‌మెంట్
వసుంధర ఎనెక్లేవ్
ఢిల్లీ - 110096

# గురుపరంపర

*మణవాళమహామునిగళ్ తనియన్ - శ్రీరంగనాథులు ప్రసాదించినది.*

శ్రీశైలేశ దయాపాత్రం దీభక్త్యాది గుణార్ణవం ।
యతీన్ద్ర ప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥

*శ్రీగురుపరంపర తనియన్ - కూరత్తాళ్వాన్ సాయించినది*

లక్ష్మీనాథ సమారమ్భాం నాథ యామున మధ్యమాం ।
అస్మదాచార్య పర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

*ఎంబెరుమానార్ తనియన్ - కూర్తాళ్వాన్ సాయించినది.*

యోనిత్యమచ్యుత పదామ్బుజ యుగ్మరుక్మ
వ్యామోహత స్తదితరాణి తృణాయమేనే ।
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

*నమ్మాళ్వార్ తనియన్ - ఆళవందార్ సాయించినది.*

మాతాపితా యువతయస్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానాం ।
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

*ఆళ్వారులతనియన్ - శ్రీపరాశరభట్టర్ ఆనతిచ్చినది.*

భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీభక్తిసార కులశేఖర యోగివాహాన్ ।
భక్తాఙ్ఘ్రిరేణు పరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥

# శరణాగతి

ఓం భగవన్నారాయణాభి మతానురూప స్వరూప రూప గుణవిభవ ఐశ్వర్య శీలాది అనవధికాతిశయ అసంఖ్యేయ కల్యాణ గుణగణాంపద్మ వనాలయాం భగవతీం శ్రియం దేవీం నిత్యాన పాయనీం నిరవద్యాం దేవదేవ దివ్య మహిషీం అఖిల జగన్మాతరం అస్మన్మాతరం అశరణ్య శరణ్యాం అనన్య శరణః శరణమహం ప్రపద్యే

# శ్రీ లక్ష్మీ అష్టోత్తరశత నామస్తోత్రము

**(దేవ్యువాచ)**

దేవ దేవ! మహా దేవ! త్రికాలజ్ఞ మహేశ్వర! ।
కరుణాకర! దేవేశ! భక్తానుగ్రహ కారక! ॥

అష్టోత్తర శతం లక్ష్మ్యాః శ్రోతు మిచ్ఛామి తత్వతః ।

**(ఈశ్వర ఉవాచ)**

దేవి సాధు మహాభాగే మహా భాగ్య ప్రదాయకం ॥
సర్వైశ్వర్య కరం పుణ్యం సర్వపాప ప్రణాశనం! ।

సర్వదారిద్ర్య శమనం శ్రవణాత్భుక్తి ముక్తిదమ్॥
రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్గుహ్యతరం పరం ।

దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టి కళాస్పదమ్ ।
పద్మాదీనాం వరాన్తానాం నిధీనాం నిత్య దాయకం ।

సమస్త దేవ సంసేవ్యం అణిమాద్యష్ట సిద్ధిదమ్ ॥
కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకం ।

తవ ప్రీత్యాఽద్య వక్ష్యామి సమాహితమనా శ్శృణు ॥
అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా ।

క్లీం బీజపద మిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ ॥
అంగన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తితః ।

ధ్యానమ్ :-

వన్దే పద్మకరాం ప్రసన్న వదనాం సౌభాగ్యదాం భాగ్యదాం ।
హస్తాభ్యాం అభయప్రదాం మణిగణైః నానావిధైః భూషితాం ॥

భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మాదిభిస్సేవితాం ।
పార్శ్వే పంకజ శఙ్ఖపద్మనిధిభిః యుక్తాం సదా శక్తిభిః ॥

సరసిజనయనే సరోజహస్తే ధవళతరాంశుక గంధమాల్యశోభే ।
భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువన భూతికరి! ప్రసీద మహ్యామ్ ॥

ప్రకృతిం వికృతిం విద్యాం సర్వభూత హిత ప్రదాం ।
శ్రద్ధాం విభూతిం సురభిం నమామి పరమాత్మికామ్ ॥

వాచం పద్మాలయాం పద్మాం శుచిం స్వాహాం స్వధాం సుధాం ।
ధన్యాం హిరణ్మయీం లక్ష్మీం నిత్యపుష్టాం విభావరీమ్ ॥

అదితిం చ దితిం దీప్తాం వసుధాం వసుధారిణీం ।
నమామి కమలాం కాన్తాం క్షమాం క్షీరోద సంభవామ్ ॥

అనుగ్రహ పరాం బుద్ధిం అనఘాం హరి వల్లభాం ।
అశోకా మమృతాం దీప్తాం లోకశోక వినాశినీమ్ ॥

నమామి ధర్మనిలయాం కరుణాం లోక మాతరం ।
పద్మప్రియాం పద్మహస్తాం పద్మాక్షీం పద్మసున్దరీమ్ ॥

పద్మోద్భవామ్ పద్మముఖీం పద్మనాభ ప్రియాం రమాం ।
పద్మమాలాధరాం దేవీం పద్మినీం పద్మగంధినీమ్ ॥

పుణ్యగంధాం సుప్రసన్నాం ప్రసాదాభిముఖీం ప్రభాం ।
నమామి చన్ద్రవదనాం చన్ద్రాం చన్ద్రసహోదరీమ్ ॥

చతుర్భుజాం చన్ద్రరూపాం ఇన్దిరాం ఇన్దు శీతలాం ।
ఆహ్లాద జననీం పుష్టిం శివాం శివకరీం సతీమ్ ॥

విమలాం విశ్వ జననీం తుష్టిం దారిద్ర్యనాశినీం ।
ప్రీతిపుష్కరిణీం శాన్తాం శుక్ల మాల్యామ్బరాం శ్రియమ్ ॥

భాస్కరీం బిల్వనిలయాం వరారోహాం యశస్వినీం ।
వసుంధరాం ఉదారాంగాం హరిణీం హేమమాలినీమ్ ॥

ధనధాన్యకరీం సిద్ధిం స్త్రైణసౌమ్యాం శుభప్రదాం ।
నృపవేశ్మ గతానన్దాం వరలక్ష్మీం వసుప్రదామ్ ॥

శుభాం హిరణ్యప్రాకారం సముద్రతనయాం జయాం ।
నమామి మఙ్గళాం దేవీం విష్ణువక్షస్థల స్థితామ్ ॥

విష్ణుపత్నీం ప్రసన్నాక్షీం నారాయణ సమాశ్రితాం ।
దారిద్ర్యధ్వంసినీం దేవీం సర్వోపద్రవవారిణీమ్ ॥

నవదుర్గాం మహాకాళీం బ్రహ్మవిష్ణు శివాత్మికాం ।
త్రికాలజ్ఞాన సంపన్నాం నమామి భువనేశ్వరీమ్ ॥

లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరఙ్గధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవ వనితాం లోకైక దీపాఙ్కురామ్ ।

శ్రీమన్మన్ద కటాక్షలబ్ధవిభవ బ్రహ్మేన్ద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వన్దే ముకున్దప్రియామ్ ॥

మాతః! నమామి కమలే! కమలాయతాక్షి!
శ్రీవిష్ణుహృత్కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే కమల కోమల గర్భగౌరి!
లక్ష్మి! ప్రసీద సతతం నమతాం శరణ్యే ॥

# ఫలశ్రుతిః

త్రికాలం యో జపేత్ విద్వాన్ షణ్మాసం విజితేన్ద్రియః ।
దారిద్ర్య ధ్వంసనం కృత్వా సర్వ మాప్నోత్యయత్నతః ॥

దేవీనామ సహస్రేషు పుణ్య మష్టోత్తరం శతం ।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః ॥

భృగువారే శతం ధీమాన్ పఠేత్ వత్సరమాత్రకం ।
అష్టైశ్వర్య మవాప్నోతి కుబేర ఇవ భూతలే ॥

దారిద్ర్య మోచనం నామ స్తోత్ర మంబాపరం శతం ।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః ॥

భుక్త్వాతు విపులాన్భోగాన్ అన్తే సాయుజ్య మాప్నుయాత్ ।
ప్రాతఃకాలే పఠేత్ నిత్యం సర్వదుఃఖోపశాన్తయే ॥

పఠంస్తు చిన్తయేత్ దేవీం సర్వాభరణ భూషితమ్ ॥
ఇతి శ్రీ లక్ష్మ్యష్టోత్తర శతనామస్తోత్రం సంపూర్ణమ్

# శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రము

## పూర్వ పీఠిక

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాన్తయే ॥

యస్యద్విరదవక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతం ।
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే ॥

వ్యాసం వసిష్ఠ నప్తారం శక్తేః పౌత్రమకల్మషం ।
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్ ॥

వ్యాసాయ విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే ।
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమోనమః ॥

అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే! ।
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే ॥

యస్య స్మరణమాత్రేణ జన్మసంసారబన్ధనాత్ ।
విముచ్యతే నమస్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే ॥

ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే

*శ్రీవైశంపాయన ఉవాచ :-*

శ్రుత్వాధర్మా నశేషేణ పావనాని చ సర్వశః ।
యుధిష్ఠిరః శాన్తనవం పునరేవాభ్యభాషత ॥

*యుధిష్ఠిర ఉవాచ :-*

కిమేకం దైవతం లోకే కిం వాఽప్యేకం పరాయణం ।
స్తువన్తః కం కమర్చన్తః ప్రాప్నుయుః మానవాశ్శుభమ్ ॥

కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః ।
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్ ॥

*శ్రీ భీష్మ ఉవాచ :-*

జగత్ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమం ।
స్తువన్నామసహస్రేణ పురుషః సతతోత్థితః ॥

తమేవ చార్చయన్నిత్యం భక్త్యా పురుషమవ్యయం ।
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమానః తమేవ చ ॥

అనాది నిధనం విష్ణుం సర్వలోకమహేశ్వరం ।
లోకాధ్యక్షం స్తువన్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్ ॥

బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తివర్ధనం ।
లోకనాథం మహద్భూతం సర్వభూతభవోద్భవమ్ ॥

ఏష మే సర్వధర్మాణాం ధర్మోఽధిక తమోమతః ।
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవైరర్చేన్నర స్సదా ॥

పరమంయో మహత్తేజః పరమంయో మహత్తపః ।
పరమంయో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్ ॥

పవిత్రాణాం పవిత్రంయో మఙ్గళానాం చ మంగళమ్ ।
దైవతం దేవతానాం చ భూతానాం యోఽవ్యయఃపితా ॥

యత స్సరాణి భూతాని భవన్త్యాది యుగాగమే ।
యస్మింశ్చ ప్రళయం యాన్తి పునరేవ యుగక్షయే ॥

తస్య లోకప్రధానస్య జగన్నాథస్య భూపతే ।
విష్ణోర్నామ సహస్రం మే శృణు పాప భయాపహమ్ ॥

యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః ।
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూతయే ॥

విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః ।
ఛన్దోఽనుష్టుప్ తథా దేవః భగవాన్ దేవకీసుతః ॥

అమృతాంశూద్భవో బీజం శక్తిర్దేవకీ నందనః ।
త్రిసామా హృదయం తస్య శాన్త్యర్థే వినియుజ్యతే ॥

విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వరం ।
అనేకరూపదైత్యాన్తం నమామి పురుషోత్తమమ్ ॥

అస్య శ్రీవిష్ణోః దివ్య సహస్ర నామస్తోత్ర మహామన్త్రస్య
శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ఛన్దః

శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారాయణో దేవతా
అమృతాంశూద్భవో భానురితి బీజం,

దేవకీనన్దన స్రష్టేతి శక్తిః
ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మన్త్రః

శంఖభృన్నందకీ చక్రీతి కీలకం
శార్‍ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం

రథాఙ్గపాణి రక్షోభ్య ఇతి నేత్రం
త్రిసామాసామగ స్సామేతి కవచం

ఆనన్దం పరబ్రహ్మేతి యోనిః
ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బనః

శ్రీ విశ్వరూప ఇతి ధ్యానం
శ్రీ మహావిష్ణు కైంకర్యరూపే శ్రీ సహస్రనామ జపే వినియోగః

# ధ్యానమ్

క్షీరోదన్వత్ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాల్లాక్ల్ప్తాసనస్థః స్ఫటికమణినిభైః మౌక్తికైః మణ్డితాఙ్గః ।

శుభ్రైరభ్రైరదభ్రై రుపరివిరచితైర్ముక్త పీయూష వర్షైః
ఆనన్దీ నః పునీయాత్ అరినళిన గదా శంఖపాణిః ముకున్దః ॥

భూఃపాదౌయస్య నాభిః వియదసురనిలః చన్ద్రసూర్యౌ చ నేత్రే ।
కర్ణావాసాశ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్య వాస్తేయ మబ్ధిః ॥

అన్తస్థం యస్య విశ్వం సుర నరఖగగో భోగి గన్ధర్వ దైత్యైః ।
చిత్రం రంరమ్యతే తం త్రిభువనవపుషం విష్ణుమీశం నమామి ॥

శాన్తాకారం భుజగశయనం పద్మనాభం సురేశం ।
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాఙ్గం ॥

లక్ష్మీకాన్తం కమలనయనం యోగి హృద్ధ్యాన గమ్యం ।
వన్దే విష్ణుం భవభయహరం సర్వలోకైకనాథమ్ ॥

మేఘశ్యామం పీతకౌశేయవాసం శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్ ।
పుణ్యోపేతం పుణ్డరీకాయతాక్షం విష్ణుం వన్దే సర్వలోకైక నాథమ్ ॥

సశంఖచక్రం సకిరీట కుండలం సపీతవస్త్రం సరసీరుహేక్షణమ్
సహార వక్షఃస్థల శోభి కౌస్తుభం నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్ ॥

# హరిః ఓమ్

విశ్వం విష్ణుర్వషట్కారో భూతభవ్య భవత్ప్రభుః ।
భూతకృద్ భూతభృద్భావో భూతాత్మా భూతభావనః ॥

పూతాత్మా పరమాత్మా చ ముక్తానాం పరమాగతిః ।
అవ్యయః పురుషః సాక్షీ క్షేత్రజ్ఞోఽ క్షర ఏవచ ॥

యోగో యోగవిదాం నేతా ప్రధాన పురుషేశ్వరః ।
నారసింహవపుః శ్రీమాన్ కేశవః పురుషోత్తమః ॥

సర్వ శ్శర్వ శ్శివస్స్థాణుః భూతాదిర్నిధి రవ్యయః ।
సంభవో భావనో భర్తా ప్రభవః ప్రభురీశ్వరః ॥

స్వయమ్భూ శ్శమ్భు రాదిత్యః పుష్కరాక్షో మహాస్వనః ।
అనాదినిధనో ధాతా విధాతా ధాతు రుత్తమః ॥

అప్రమేయో హృషీకేశః పద్మనాభోఽ మరప్రభుః ।
విశ్వకర్మా మనుస్త్వష్టా స్థవిష్ఠః స్థవిరో ధ్రువః ॥

అగ్రాహ్యః శాశ్వతః కృష్ణో లోహితాక్షః ప్రతర్దనః ।
ప్రభూత స్త్రికకుద్ధామ పవిత్రం మఙ్గళం పరమ్ ॥

ఈశానః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠః శ్రేష్ఠః ప్రజాపతిః ।
హిరణ్యగర్భో భూగర్భో మాధవో మధుసూదనః ॥

ఈశ్వరో విక్రమీధన్వీ మేధావీ విక్రమః క్రమః ।
అనుత్తమో దురాధర్షః కృతజ్ఞః కృతిరాత్మవాన్ ॥

సురేశ  శ్శరణం శర్మ విశ్వరేతాః ప్రజాభవః ।
అహస్సవంత్సరో వ్యాళః ప్రత్యయ స్సర్వదర్శనః ॥

అజ స్సర్వేశ్వరస్సిద్ధః సిద్ధి స్సర్వాది రచ్యుతః ।
వృషాకపిరమేయాత్మా సర్వయోగ వినిస్సృతః ॥

వసుర్వసుమనాస్సత్యః సమాత్మా సమ్మితస్సమః ।
అమోఘః పుణ్డరీకాక్షో వృషకర్మా వృషాకృతిః ॥

రుద్రో బహుశిరా బభ్రుః విశ్వయోని శ్శుచిశ్రవాః ।
అమృత శ్శాశ్వతః స్థాణుః వరారోహో మహాతపాః ॥

సర్వగ స్సర్వవిద్భానుః విష్వక్సేనో జనార్దనః ।
వేదోవేదవిదవ్యంగో వేదాంగో వేదవిత్కవిః ॥

లోకాధ్యక్ష స్సురాధ్యక్షో ధర్మాధ్యక్షః కృతాకృతః ।
చతురాత్మా చతుర్వ్యూహః చతుర్దంష్ట్రశ్చతుర్భుజః ॥

భ్రాజిష్ణు ర్భోజనం భోక్తా సహిష్ణు ర్జగదాదిజః ।
అనఘో విజయో జేతా విశ్వయోనిః పునర్వసుః ॥

ఉపేన్ద్రో వామనః ప్రాంశుః అమోఘ శ్శుచి రూర్జితః ।
అతీన్ద్ర స్సంగ్రహ స్సర్గో ధృతాత్మా నియమో యమః ॥

వేద్యోవైద్య స్సదా యోగీ వీరహా మాధవో మధుః ।
అతీన్ద్రియో మహామాయో మహోత్సాహో మహాబలః ॥

మహాబుద్ధిర్మహావీర్యో మహాశక్తిర్మహాద్యుతిః ।
అనిర్దేశ్యవపుశ్శ్రీమాన్ అమేయాత్మా మహాద్రిధృక్ ॥

మహేష్వాసో మహీభర్తా శ్రీనివాస స్సతాంగతిః ।
అనిరుద్ధ స్సురానన్దో గోవిన్దో గోవిదాం పతిః ॥

మరీచి ర్దమనో హంసః సువర్ణో భుజగోత్తమః ।
హిరణ్యానాభః సుతపాః పద్మనాభః ప్రజాపతిః ॥

అమృత్యు స్సర్వదృక్సింహః సంధాతా సంధిమాన్ స్థిరః ।
ఆజో దుర్మర్షణః శాస్తా విశ్రుతాత్మా సురారిహా ॥

గురుర్గురుతమో ధామ సత్యస్సత్య పరాక్రమః ।
నిమిషోఽ నిమిషః స్రగ్వీ వాచస్పతి రుదారధీః ॥

అగ్రణీర్గ్రామణీ శ్రీమాన్ న్యాయోనేతా సమీరణః ।
సహస్రమూర్ధా విశ్వాత్మా సహస్రాక్షః సహస్రపాత్ ॥

ఆవర్తనో నివృత్తాత్మా సంవృత స్సంప్రమర్దనః ।
అహస్సంవర్తకో వహ్నిః అనిలో ధరణీధరః ॥

సుప్రసాదః ప్రసన్నాత్మా విశ్వదృగ్విశ్వభుగ్విభుః ।
సత్కర్తా సత్కృతస్సాధుః జహ్నుర్నారాయణో నరః ॥

ఆసంఖ్యేయోఽ ప్రమేయాత్మా విశిష్ట శ్శిష్టకృచ్ఛుచిః ।
సిద్ధార్థః సిద్ధసంకల్పః సిద్ధిదస్సిద్ధి సాధనః ॥

వృషాహీ వృషభో విష్ణుః వృషపర్వా వృషోదరః ।
వర్ధనో వర్ధమానశ్చ వివిక్త శ్శ్రుతిసాగరః ॥

సుభుజో దుర్ధరో వాగ్మీ మహేంద్రో వసుదో వసుః ।
నైకరూపో బృహద్రూపః శిపివిష్టః ప్రకాశనః ॥

ఓజస్తేజో ద్యుతిధరః ప్రకాశాత్మా ప్రతాపనః ।
ఋద్ధః స్పష్టాక్షరో మన్త్రః చన్ద్రాంశు ర్భాస్కర ద్యుతిః ॥

అమృతాంశూద్భవో భానుః శశిబిందు స్సురేశ్వరః ।
ఔషధం జగత స్సేతుః సత్యధర్మ పరాక్రమః ॥

భూతభవ్య భవన్నాథః పవనః పావనోఽ నలః ।
కామహా కామకృత్కాన్తః కామః కామప్రదః ప్రభుః ॥

యుగాది కృద్యుగావర్తో నైకమాయో మహాశనః ।
అదృశ్యో౽ వ్యక్తరూపశ్చ సహస్రజిదనన్తజిత్ ॥

ఇష్టోవిశిష్ట శ్శిష్టేష్టః శిఖణ్డీ నహుషో వృషః ।
క్రోధహా క్రోధకృత్కర్తా విశ్వబాహుర్మ హీధరః ॥

అచ్యుతః ప్రథితః ప్రాణః ప్రాణదో వాసవానుజః ।
అపాం నిధి రధిష్ఠానం అప్రమత్తః ప్రతిష్ఠితః ॥

స్కందః స్కందధరో ధుర్యో వరదో వాయు వాహనః ।
వాసుదేవో బృహద్భానుః ఆదిదేవః పురందరః ॥

అశోకస్తారణ స్తారః శూరః శౌరిర్జనేశ్వరః ।
అనుకూలః శతావర్తః పద్మీపద్మనిభేక్షణః ॥

పద్మనాభో౽ రవిందాక్షః పద్మగర్భః శరీరభృత్ ।
మహర్ధిః ఋద్ధో వృద్ధాత్మా మహాక్షో గరుడధ్వజః ॥

అతులశ్శరభో భీమః సమయజ్ఞో హవిర్హరిః ।
సర్వలక్షణ లక్షణ్యో లక్ష్మీవాన్ సమితిఞ్జయః ॥

విక్షరో రోహితో మార్గో హేతు ర్దామోదర స్సహః ।
మహీధరో మహాభాగో వేగవానమితాశనః ॥

ఉద్భవః క్షోభణో దేవః శ్రీగర్భః పరమేశ్వరః ।
కరణం కారణం కర్తా వికర్తా గహనో గుహః ॥

వ్యవసాయో వ్యవస్థానః సంస్థానః స్థానదో ధ్రువః ।
పరర్ధిః పరమస్పష్టః తుష్టః పుష్టః శుభేక్షణః ॥

రామో విరామో విరజో మార్గోనేయో నయో౽ నయః ।
వీరశ్శక్తిమతాం శ్రేష్ఠో ధర్మోధర్మవిదుత్తమః ॥

వైకుణ్ఠః పురుషః ప్రాణః ప్రాణదః ప్రణవః పృథుః ।
హిరణ్యగర్భ శ్శత్రుఘ్నో వ్యాప్తో వాయురధోక్షజః ॥

ఋతుస్సుదర్శనః కాలః పరమేష్ఠీ పరిగ్రహః ।
ఉగ్రస్సంవత్సరో దక్షో విశ్రామో విశ్వదక్షిణః ॥

విస్తారః స్థావరః స్థాణుః ప్రమాణం బీజమవ్యయమ్ ।
అర్థోఽనర్థో మహాకోశో మహాభోగో మహాధనః ॥

అనిర్విణ్ణః స్థవిష్ఠో భూః ధర్మయూపో మహామఖః ।
నక్షత్రనేమి ర్నక్షత్రీ క్షమః క్షామస్సమీహనః ॥

యజ్ఞ ఇజ్యో మహేజ్యశ్చ క్రతుస్సత్రం సతాంగతిః ।
సర్వదర్శీ వియుక్తాత్మా సర్వజ్ఞో జ్ఞానముత్తమమ్ ॥

సువ్రతస్సుముఖస్సూక్ష్మః సుఘోషస్సుఖదస్సుహృత్ ।
మనోహరో జితక్రోధో వీరబాహు ర్విదారణః ॥

స్వాపనః స్వవశో వ్యాపీ నైకాత్మా నైకకర్మకృత్ ।
వత్సరో వత్సలో వత్సీ రత్నగర్భో ధనేశ్వరః ॥

ధర్మగుబ్ధర్మకృద్ధర్మీ సదసత్ క్షరమక్షరమ్ ।
అవిజ్ఞాతా సహస్రాంశుః విధాతా కృతలక్షణః॥

గభస్తి నేమిస్సత్త్వస్థః సింహో భూతమహేశ్వరః ।
ఆదిదేవో మహాదేవో దేవేశో దేవభృద్గురుః ॥

ఉత్తరో గోపతిర్గోప్తా జ్ఞానగమ్యః పురాతనః ।
శరీరభూతభృద్భోక్తా కపీన్ద్రో భూరిదక్షిణః ॥

సోమపోఽమృతపస్సోమః పురుజిత్పురుసత్తమః ।
వినయో జయస్సత్యసన్ధో దాశార్హ స్సాత్వతాంపతిః ॥

జీవో వినయితాసాక్షీ ముకుందోఽమిత విక్రమః ।
అమ్భోనిధిరనన్తాత్మా మహోదధిశయోఽన్తకః ॥

అజో మహార్హః స్వాభావ్యో జితామిత్రః ప్రమోదనః ।
ఆనన్దో నన్దనోనన్దః సత్యధర్మా త్రివిక్రమః ॥

మహర్షిః కపిలాచార్యః కృతజ్ఞో మేదినీపతిః ।
త్రిపదస్త్రిదశాధ్యక్షః మహాశృఙ్గః కృతాన్తకృత్ ॥

మహావరాహో గోవిన్దః సుషేణః కనకాఙ్గదీ ।
గుహ్యో గభీరో గహనో గుప్తశ్చక్రగదాధరః ॥

వేధాఃస్వాంగోఽజితః కృష్ణో దృఢస్సఙ్కర్షణోఽచ్యుతః ।
వరుణో వారుణో వృక్షః పుష్కరాక్షో మహామనాః ॥

భగవాన్ భగహాఽఽనన్దీ వనమాలీ హలాయుధః ।
ఆదిత్యో జ్యోతిరాదిత్యః సహిష్ణుర్గతిసత్తమః ॥

సుధన్వా ఖణ్డపరశుః దారుణో ద్రవిణప్రదః ।
దివిస్పృక్సర్వ దృగ్వ్యాసో వాచస్పతిరయోనిజః ॥

త్రిసామా సామగస్సామః నిర్వాణం భేషజం భిషక్ ।
సన్యాసకృచ్ఛమశ్శాన్తో నిష్ఠాశాన్తిః పరాయణం ॥

శుభాంగశాన్తిదస్స్రష్టా కుముదః కువలేశయః ।
గోహితో గోపతిర్గోప్తా వృషభాక్షో వృషప్రియః ॥

అనివర్తీ నివృత్తాత్మా సంక్షేప్తా క్షేమకృచ్ఛివః ।
శ్రీవత్సవక్షాః శ్రీవాసః శ్రీపతిః శ్రీమతాంవరః ॥

శ్రీదశ్శ్రీశః శ్రీనివాసః శ్రీనిధిశ్శ్రీవిభావనః ।
శ్రీధరశ్శ్రీకరశ్శ్రేయః శ్రీమాన్ లోకత్రయాశ్రయః ॥

స్వక్ష స్స్వఙ్గ శ్శతానన్దో నన్దిర్జ్యోతి ర్గణేశ్వరః ।
విజితాత్మా విధేయాత్మా సత్కీర్తిశ్ఛిన్న సంశయః ॥

ఉదీర్ణస్సర్వతశ్చక్షుః అనీశ శ్శాశ్వతః స్థిరః ।
భూశయో భూషణో భూతిః విశోక శ్శోకనాశనః ॥

అర్చిష్మా నర్చితః కుమ్భో విశుద్ధాత్మా విశోధనః ।
అనిరుద్ధోఽ ప్రతిరథః ప్రద్యుమ్నోఽ మిత విక్రమః ॥

కాలనేమినిహా వీరః శౌరిః శ్శూరజనేశ్వరః ।
త్రిలోకాత్మా త్రిలోకేశః కేశవః కేశిహా హరిః ॥

కామదేవః కామపాలః కామీ కాన్తః కృతాగమః ।
అనిర్దేశ్యవపుః విష్ణుః వీరోఽ నంతో ధనఞ్జయః ॥

బ్రహ్మణ్యో బ్రహ్మకృత్ బ్రహ్మా బ్రహ్మ బ్రహ్మ వివర్ధనః ।
బ్రహ్మవిత్ బ్రాహ్మణో బ్రహ్మీ బ్రహ్మజ్ఞో బ్రాహ్మణప్రియః ॥

మహాక్రమో మహాకర్మా మహాతేజా మహోరగః ।
మహాక్రతు ర్మహాయజ్వా మహాయజ్ఞో మహాహవిః ॥

స్తవ్యస్స్తవప్రియ స్స్తోత్రం స్తుతి స్తోతా రణప్రియః ।
పూర్ణః పూరయితా పుణ్యః పుణ్యకీర్తి రనామయః ॥

మనోజవః తీర్థకరో వసురేతా వసుప్రదః ।
వసుప్రదో వాసుదేవో వసుర్వసుమనా హవిః ॥

సద్గతిః స్సత్కృతిస్సత్తా సద్భూతి స్సత్పరాయణః ।
శూరసేనో యదుశ్రేష్ఠః సన్నివాస స్సుయామునః ॥

భూతావాసో వాసుదేవః సర్వాసునిలయోఽ నలః ।
దర్పహా దర్పదో దృప్తో దుర్ధరోఽ థాపరాజితః ॥

విశ్వమూర్తిర్మహామూర్తిః దీప్తమూర్తి రమూర్తిమాన్ ।
అనేకమూర్తిరవ్యక్తః శతమూర్తి శ్శతాననః ॥

ఏకో నైక స్సవః కః కిం యత్తత్పద మనుత్తమమ్ ।
లోకబన్ధు ర్లోకనాథో మాధవో భక్తవత్సలః ॥

సువర్ణ వర్ణో హేమాంగో వరాంగశ్చందనాంగదీ ।
వీరహా విషమ శ్శూన్యో ఘృతాశీరచలశ్చలః ॥

అమానీ మానదో మాన్యో లోకస్వామీ త్రిలోక్ ధృత్ ।
సుమేధా మేధజో ధన్యః సత్యమేధా ధరాధరః ॥

తేజో వృషో ద్యుతిధరః సర్వశస్త్ర భృతాంవరః ।
ప్రగ్రహో నిగ్రహో వ్యగ్రో నైకశృంగో గదాగ్రజః ॥

చతుర్మూర్తి శ్చతుర్బాహుః చతుర్వ్యూహః చతుర్గతిః ।
చతురాత్మా చతుర్భావః చతుర్వేదవిదేకపాత్ ॥

సమావర్తో నివృత్తాత్మా దుర్జయో దురతిక్రమః ।
దుర్లభో దుర్గమో దుర్గో దురావాసో దురారిహా ॥

శుభాంగో లోకసారంగః సుతన్తు స్తన్తువర్ధనః ।
ఇన్ద్రకర్మా మహాకర్మా కృతకర్మా కృతాగమః ॥

ఉద్భవ స్సుందర స్సున్దో రత్ననాభ స్సులోచన ।
అర్కో వాజసని శ్శృంగీ జయన్తః సర్వవిజ్జయీ ॥

సువర్ణ బిందు రక్షోభ్యః సర్వవాగీశ్వరేశ్వరః ।
మహాహ్రదో మహాగర్తో మహాభూతో మహానిధిః ॥

కుముదః కున్దరః కుందః పర్జన్యః పావనోఽనిలః ।
అమృతాశోఽమృతవపుః సర్వజ్ఞః సర్వతోముఖః ॥

సులభ స్సువ్రత స్సిద్ధః శత్రుజి చ్ఛత్రుతాపనః ।
న్యగ్రోధోమ్బరోఽ శ్వత్థః చాణూరాన్ధ్ర నిషూదనః ॥

సహస్రార్చి స్సప్తజిహ్వః సప్తైథా స్సప్తవాహనః ।
అమూర్తి రనఘోఽ చిన్త్యో భయకృద్భయ నాశనః ॥

అణుర్బృహ త్కృశః స్థూలో గుణభృన్నిర్గుణోమహాన్ ।
అధృత స్స్వధృత స్స్వాస్యః ప్రాగ్వంశో వంశ వర్ధనః ॥

భారభృత్ కథితో యోగీ యోగీశ స్సర్వ కామదః ।
ఆశ్రమ శ్శ్రమణః క్షామః సుపర్ణో వాయువాహనః ॥

ధనుర్ధరో ధనుర్వేదో దణ్డోదమయితాదమః ।
అపరాజిత స్సర్వసహో నియన్తా నియమో యమః ॥

సత్త్వవాన్ సాత్త్వికః స్సత్యః సత్యధర్మపరాయణః ।
అభిప్రాయః ప్రియార్హోర్హః ప్రియకృత్ ప్రీతివర్ధనః ॥

విహాయసగతిర్జ్యోతిః సురుచిర్హుతభుగ్విభుః ।
రవిర్విరోచన స్సూర్యః సవితా రవిలోచనః ॥

అనన్త హుతభుగ్భోక్తా సుఖదో నైకదోఽ గ్రజః ।
అనిర్విణ్ణ స్సదామర్షీ లోకాధిష్ఠాన మద్భుతః ॥

సనా త్సనాతనతమః కపిలః కపిరవ్యయః ।
స్వస్తిద స్స్వస్తికృత్ స్వస్తి స్వస్తిభుక్ స్వస్తిదక్షిణః ॥

అరౌద్రః కుండలీ చక్రీ విక్రమ్యూర్జిత శాసనః ।
శబ్దాతిగ శ్శబ్దసహః శిశిర శ్శర్వరీకరః ॥

అక్రూరః పేశలో దక్షో దక్షిణః క్షమిణాం వరః ।
విద్వత్తమో వీతభయః పుణ్యశ్రవణకీర్తనః ॥

ఉత్తారణో దుష్కృతిహా పుణ్యో దుస్స్వప్న నాశనః ।
వీరహా రక్షణ స్సన్తో జీవనః పర్యవస్థితః ॥

అనంత రూపోఽ నన్త శ్రీః జితమన్యుర్భయాపహః ।
చతురశ్రో గభీరాత్మా విదిశో వ్యాదిశో దిశః ॥

అనాది ర్భూర్భువో లక్ష్మీః సువీరో రుచిరాంగదః ।
జననో జనజన్మాదిః భీమో భీమపరాక్రమః ॥

ఆధారనిలయోఽ ధాతా పుష్పహాసః ప్రజాగరః ।
ఊర్ధ్వగ స్సత్పథాచారః ప్రాణదః ప్రణవః పణః ॥

ప్రమాణం ప్రాణనిలయః ప్రాణధృత్ ప్రాణజీవనః ।
తత్త్వం తత్త్వవిదేకాత్మా జన్మమృత్యు జరాతిగః ॥

భూర్భువ స్స్వస్తరుస్తారః సవితా ప్రపితామహః ।
యజ్ఞో యజ్ఞపతిర్యజ్వా యజ్ఞాంగో యజ్ఞవాహనః ॥

యజ్ఞభృత్ యజ్ఞకృత్ యజ్ఞీ యజ్ఞభుక్ యజ్ఞసాధనః ।
యజ్ఞాన్తకృత్ యజ్ఞగుహ్యం అన్నమన్నాద ఏవచ ॥

ఆత్మయోని స్స్వయం జాతో వైఖాన స్సామగాయనః ।
దేవకీనన్దన స్స్రష్టా క్షితీశః పాపనాశనః ॥

శఙ్ఖభృత్ నన్దకీ చక్రీ శార్ఙ్గధన్వా గదాధరః ।
రథాంగపాణి రక్షోభ్యః సర్వప్రహరణాయుధః ॥

శ్రీ సర్వప్రహరణాయుధ ఓం నమ ఇతి

వనమాలీ గదీ శార్ఙ్గీ శంఖీ చక్రీ చ నన్దకీ ।
శ్రీమన్నారాయణో విష్ణుః వాసుదేవోఽ భిరక్షతు॥

*(ఈ పై శ్లోకములను రెండిటిని రెండుమారులు చదువవలెను.)*

## ఉత్తర పీఠికా

ఇతీదం కీర్తనీయస్య కేశవస్య మహాత్మనః ।
నామ్నాం సహస్రం దివ్యానాం అశేషేణ ప్రకీర్తితమ్ ॥

య ఇదం శృణుయాత్ నిత్యం యశ్చాపి పరికీర్తయేత్ ।
నాశుభం ప్రాప్నుయాత్కిఞ్చిత్ సోఽముత్రేహ చ మానవః ॥

వేదాన్తగో బ్రాహ్మణస్స్యాత్ క్షత్రియో విజయీ భవేత్ ।
వైశ్యో ధనసమృద్ధస్స్యాత్ శూద్ర స్సుఖ మవాప్నుయాత్ ॥

ధర్మార్థీ ప్రాప్నుయాద్ధర్మం అర్థార్థీచార్థ మాప్నుయాత్ ।
కామానవాప్నుయాత్కామీ ప్రజార్థీ చాప్నుయాత్ప్రజామ్ ॥

భక్తిమాన్య స్సదోత్థాయ శుచిః సద్గత మానసః ।
సహస్రం వాసుదేవస్య నామ్నామేతత్ ప్రకీర్తయేత్ ॥

యశః ప్రాప్నోతి విపులం యాతి ప్రాధాన్య మేవ చ ।
అచలాం శ్రియమాప్నోతి శ్రేయః ప్రాప్నోత్యనుత్తమమ్ ॥

న భయం క్వచిదాప్నోతి వీర్యం తేజశ్చ విన్దతి ।
భవత్యరోగో ద్యుతిమాన్ బలరూప గుణాన్వితః ॥

రోగార్తో ముచ్యతే రోగాత్ బద్ధో ముచ్యేత బన్ధనాత్ ।
భయాన్ముచ్యేత భీతస్తు ముచ్యేతాపన్న ఆపదః ॥

దుర్గాణ్యతితరత్యాశు పురుషః పురుషోత్తమం ।
స్తువన్నామ సహస్రేణ నిత్యం భక్తి సమన్వితః ॥

వాసుదేవాశ్రయో మర్త్యో వాసుదేవ పరాయణః ।
సర్వపాప విశుద్ధాత్మా యాతి బ్రహ్మసనాతనమ్ ॥

న వాసుదేవ భక్తానాం అశుభం విద్యతే క్వచిత్ ।
జన్మమృత్యు జరావ్యాధిభయం నైవోప జాయతే ॥

ఇమం స్తవ మధీయానః శ్రద్ధాభక్తి సమన్వితః ।
యుజ్యేతాత్మ సుఖక్షాన్తిః శ్రీధృతి స్మృతి కీర్తిభిః ॥

న క్రోధో న చ మాత్సర్యం నలోభో నాఽశుభామతిః ।
భవన్తి కృతపుణ్యానాం భక్తానాం పురుషోత్తమే ॥

ద్యౌ స్సచన్ద్రార్క నక్షత్రం ఖం దిశో భూర్మహోదధిః ।
వాసుదేవస్య వీర్యేణ విధృతాని మహాత్మనః ॥

ససురాసుర గన్ధర్వం సయక్షోరగ రాక్షసం ।
జగద్వశే వర్తతేదం కృష్ణస్య స చరాచరమ్ ॥

ఇన్ద్రియాణి మనోబుద్ధిః సత్త్వం తేజో బలం ధృతిః ।
వాసుదేవాత్మకాన్యాహుః క్షేత్రం క్షేత్రజ్ఞ ఏవచ ॥

సర్వాగమానామాచారః ప్రథమం పరికల్పితః ।
ఆచార ప్రభవో ధర్మోధర్మస్య ప్రభురచ్యుతః ॥

ఋషయః పితరో దేవా మహాభూతాని ధాతవః ।
జంగమాజంగమం చేదం జగన్నారాయణోద్భవం ॥

యోగో జ్ఞానం తథా సాంఖ్యం విద్యాశ్శిల్పాదికర్మ చ ।
వేదా శాస్త్రాణి విజ్ఞానం ఏతత్సర్వం జనార్దనాత్ ॥

ఏకో విష్ణు ర్మహద్భూతం పృథగ్భూతా న్యనేకశః ।
త్రీన్లోకాన్ వ్యాప్య భూతాత్మా భుఙ్క్తే విశ్వభుగవ్యయః ॥

ఇమం స్తవం భగవతో విష్ణోర్వ్యాసేన కీర్తితమ్ ।
పఠేద్య ఇచ్ఛేత్ పురుషః శ్రేయః ప్రాప్తుం సుఖాని చ ॥

విశ్వేశ్వరమజం దేవం జగతః ప్రభుమవ్యయం ।
భజన్తి యే పుష్కరాక్షం న తే యాన్తి పరాభవమ్ ॥
*న తే యాన్తి పరాభవమ్ ఓమ్ నమ ఇతి*

*అర్జున ఉవాచ :–*
పద్మపత్ర విశాలక్ష పద్మనాభ సురోత్తమ ।
భక్తానా మనురక్తానాం త్రాతాభవ జనార్దన ॥

*శ్రీ భగవానువాచ :–*
యోమాం నామసహస్రేణ స్తోతుమిచ్ఛతి పాణ్డవ! ।
సోఽహ మేకేన శ్లోకేన స్తుత ఏవ న సంశయః ॥
*స్తుత ఏవ న సంశయ ఓమ్ నమ ఇతి*

*వ్యాస ఉవాచ :–*
వాసనాత్ వాసు దేవస్య వాసితం తే జగత్త్రయం ।
సర్వభూత నివాసోఽసి వాసుదేవ నమోఽస్తుతే ॥
*శ్రీ వాసుదేవ నమోస్తుత ఓమ్ నమ ఇతి*

*పార్వత్యువాచ :–*
కేనోపాయేన లఘునా విష్ణోర్నామ సహస్రకం ।
పఠ్యతే పండితైః నిత్యం శ్రోతు మిచ్ఛామ్యహం ప్రభో ॥

*ఈశ్వర ఉవాచ :*
శ్రీరామ రామ రామేతి రమేరామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే! ॥
*శ్రీ రామనామ వరానన ఓమ్ నమ ఇతి*

*బ్రహ్మోవాచ :–*
నమోఽస్త్వనన్తాయ సహస్రమూర్తయే ।
సహస్రపాదాక్షి శిరోరు బాహవే ॥

సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే ।
సహస్రకోటీ యుగధారిణే నమః ॥

*శ్రీ సహస్రకోటీ యుగధారిణ ఓమ్ నమ ఇతి*

*సఞ్జయ ఉవాచ :-*

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్రపార్థో ధనుర్ధరః ।
తత్రశ్రీః విజయో భూతిః ధ్రువా నీతిః మతిర్మమ ॥

*శ్రీ భగవానువాచ :-*

అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

పరిత్రాణయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం ।
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే ॥

ఆర్తా విషణ్ణాశ్శిథిలాశ్చ భీతాః ఘోరేషు చ వ్యాధిషు వర్తమానాః ।
సంకీర్త్య నారాయణ శబ్దమాత్రం విముక్త దుఃఖాఃసుఖినోభవన్తి ॥

యదక్షర పదభ్రష్టం మాత్రాహీనంతు యద్భవేత్ ।
తత్సర్వం క్షమ్యతాం దేవ! నారాయణ! నమోఽస్తుతే ॥

ఇతి శ్రీ మహాభారతే శతసహస్రికాయాం ।
సంహితాయాం వైయాసిక్యామ్ ఆనుశాసనికపర్వణి మోక్షధర్మే
శ్రీ భీష్మ యుధిష్ఠిర సంవాదే శ్రీ విష్ణోః దివ్యసహస్రనామ
స్తోత్రం నామ చతుః పంచాశ దధిక ద్విశత తమోఽధ్యాయః

కాయేన వాచా మనసేన్ద్రియైర్వా
బుద్ధ్యాత్మనా వా ప్రకృతేస్స్వభావాత్ ।
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణాయేతి సమర్పయామి ॥

శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి

ఓమ్ తత్ సత్ సర్వం శ్రీకృష్ణార్పణమస్తు

# పంచాయుధ స్తోత్రము

స్ఫురత్ సహస్రార శిఖాతి తీవ్రం
సుదర్శనం భాస్కరకోటితుల్యం ।
సురద్విషాం ప్రాణవినాశి, విష్ణోః
చక్రం సదాఽహం శరణం ప్రపద్యే ॥

విష్ణోర్ముముఖోత్థానిల పూరితస్య
యస్య ధ్వని ర్దానవ దర్పహంతా ।
తం పాంచజన్యం శశికోటి శుభ్రం
శంఖం సదాఽహం శరణం ప్రపద్యే ॥

హిరణ్మయీం మేరుసమానసారాం
కౌమోదకీం దైత్యకులైకహంత్రీం ।
వైకుంఠవామాగ్ర కరాభిమృష్టాం
గదాం సదాఽహం శరణం ప్రపద్యే ॥

రక్షోఽసురాణాం కఠినోగ్ర కంఠ
చ్ఛేదక్షరచ్ఛోణిత దిగ్ధధారం ।
తం నందకం నామ హరేః ప్రదీప్తం
ఖడ్గం సదాఽహం శరణం ప్రపద్యే ॥

యజ్జ్యానినాద శ్రవణాత్సురాణాం
చేతాంసి నిర్ముక్త భయాని సద్యః ।
భవంతి దైత్యాశని బాణవర్షైః
శార్ఙ్గంసదాఽహం శరణం ప్రపద్యే ॥

# ఫలశ్రుతి

ఇమం హరేః పంచ మహాయుధానాం స్తవంపఠేత్ యోఽనుదినం ప్రభాతే ।
సమస్త దుఃఖాని భయాని సద్యః పాపాని నశ్యంతి సుఖాని సంతి ॥

వనే రణే శత్రు జలాగ్నిమధ్యే యదృచ్ఛ యాపత్సు మహాభయేషు ।
ఇదం పఠం స్తోత్ర మనాకులాత్మా సుఖీభవేత్ తత్కృతసర్వరక్షః ॥

సశంఖచక్రం సగదాఽసి శార్ఙ్గం పీతాంబరం కౌస్తుభవత్స చిహ్నం ।
శ్రియాసమేతో జ్జ్వలశోభితాంగం విష్ణుం సదాఽహం శరణం ప్రపద్యే ॥

జలే రక్షతు వారాహః స్థలే రక్షతు వామనః ।
అటవ్యాం నారసింహశ్చ సర్వతః పాతు కేశవః ॥

## శ్లో..“జ్ఞానానందమయందేవం నిర్మల స్ఫటికాకృతిమ్
## ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే”
## (శ్రీ విష్ణు సహస్ర నామములు)

| | | |
|---|---|---|
| 1. | విశ్వమ్ | : విశ్వమంతటా సంపూర్ణముగా నుండువాడు. |
| 2. | విష్ణుః | : సర్వమూ వ్యాపించి ఉన్నవాడు. |
| 3. | వషట్కారః | : 'వషట్' ఇవ్వబడెడి వాడు. |
| | (వషట్ | : యజ్ఞమందు ప్రతి మంత్రము చివర మంత్ర జలమును వషట్ అను శబ్దముతో వదులుతారు.) |
| 4. | భూతభవ్య భవత్ప్రభుః | : భూత భవిష్యద్వర్తమాన కాలములకు స్వామి, సమస్త పదార్థములకు శేషి. |
| 5. | భూతకృద్ | : సంకల్పమాత్రమున సకల చరాచరములను స్వతంత్రుడై సృష్టించువాడు. |
| 6. | భూతభృత్ | : సమస్త భూతములను భరించువాడు. |
| 7. | భావః | : నెమలి తన పింఛమును ముడుచుకొని అవసరము కలిగినపుడు ప్రకాశింపచేయుచు ప్రకాశించునటుల తనలోని సర్వ విభూతులను ప్రకాశించువాడు. |
| 8. | భూతాత్మా | : సమస్త భూతములకును తానాత్మగానుండువాడు. |
| 9. | భూతభావనః | : జీవులను పుట్టించి ధారక పోషక భోగ్యములనొసగి వృద్ధిచేయువాడు. |
| 10. | పూతాత్మా | : కర్మఫలములు (దోషాదులు) జీవాత్మకేగాని పరమాత్మకు లేకుండుటచే సదా పవిత్రాత్ముడు. |
| 11. | పరమాత్మా | : సర్వులకూ తాను ఆత్మయె కాని తనకు వేరొక ఆత్మలేనివాడు. |
| 12. | ముక్తానాం పరమాగతిః | : ముక్తులకు ఆశించి పొందదగిన పరమ గమ్యుడు. |
| 13. | అవ్యయః | : పరమాత్మను చేరిన ముక్తులను సంసారమునకు మరలింపనివాడు. |

14. పురుషః : భక్తులకు తన సమస్త గుణానుభవములను సమృద్ధిగా ఇచ్చువాడు

15. సాక్షీ : 1. భక్తుల ఆనందమును వీక్షించి ప్రీతితో కటాక్షించువాడు.
2. సర్వమూ ప్రత్యక్షముగా వీక్షించగలవాడు.

16. క్షేత్రజ్ఞః : (క్షేత్రము – శరీరము) శరీరములో జరుగు క్రియలన్నిటిని గ్రహించువాడు.

17. అక్షరః : 1. ముక్తులకు తననను భవించుటకు తగిన శరీరముల నొసంగువాడు.
2. నాశనము లేనివాడు

18. యోగః : 1. ముక్తులు తనను ఎంత అనుభవించినను తరుగని కల్యాణగుణములు కలవాడు.
2. తనను శరణు పొందిన వారి ముక్తికి తానే ఉపాయమైనవాడు

19. యోగవిదాం నేతా : యోగులకు ప్రభువు. కర్మజ్ఞానాది సాధనాంతరములకు ఫలమునొసంగువాడు

20. ప్రధాన పురుషేశ్వరః : ప్రధానము–ప్రకృతి, పురుషుడు–జీవుడు ప్రకృతికిని, జీవులకును నియామకుడు

21. నారసింహావపుః : ప్రహ్లాదరక్షణకు నరసింహ శరీరమును ధరించినవాడు.

22. శ్రీమాన్ : 1. (శ్రీ–లక్ష్మీదేవి) లక్ష్మీదేవి హృదయమందు ఉన్నవాడు. సర్వదా లక్ష్మీ సమేతుడు.
2. నరసింహము వంటి భీకరాకారము నందు గూడ తరగని సౌందర్యముతో మనోహరముగా ప్రకాశించువాడు.

23. కేశవః : ఆశ్చర్యము కలిగించు అందమైన నీలకేశ సంపదగలవాడు.

24. పురుషోత్తమః : సమస్తలోకముల పురుష లందరిలో ఉత్తముడు త్రివిధ చేతనులైన బద్ధ – నిత్య – ముక్తులలో ఉత్తముడు.

25. సర్వః : సర్వము తానే అయి ఉన్నవాడు.

| | | |
|---|---|---|
| 26. | శర్వః | : సమస్త జీవుల దుఃఖములను, అనిష్టంబులను నశింప చేయువాడు. |
| 27. | శివః | : సమస్త జీవులకు శుభమును కలిగించువాడు. |
| 28. | స్థాణుః | : భక్తులను అనుగ్రహించుటలో స్థిరమైనవాడు. |
| 29. | భూతాదిః | : సకల భూతములకు ప్రాణులకు మూలము అయినందున ప్రాప్యుడు |
| 30. | అవ్యయనిధయే | : అనేక విధములననుభ వించిననూ తరుగక నిధివలె ప్రకాశించువాడు. |
| 31. | సంభవః | : ధర్మ సంరక్షణార్ధము ప్రతియుగమున అవతరించువాడు |
| 32. | భావనః | : సకల జీవులకు వారి కర్మలననుసరించి ఫలము నిచ్చుచు సాధుజనులను ఉజ్జీవింప జేయువాడు. |
| 33. | భర్తా | : సర్వులనూ పోషించి పాలించువాడు. |
| 34. | ప్రభవః | : కర్మతో సంబంధములేకయే ఉత్కృష్టమైన జన్మనెత్తువాడు |
| 35. | ప్రభుః | : 1. బ్రహ్మాదులకు గూడ భోగమోక్షము నీయసమర్థుడు.<br>2. స్వతంత్రుడు, సర్వశక్తి సమన్వితుడు. |
| 36. | ఈశ్వరః | : అవతారములయందును మిక్కిలి ఉపయుక్తమగు గుణైశ్వర్యముకలవాడు. |
| 37. | స్వయంభుః | : కర్మాధీన శరీరముతో గాక స్వేచ్ఛగా ఉద్భవించువాడు. |
| 38. | శంభుః | : సకలశుభములను ప్రసాదించువాడు. |
| 39. | ఆదిత్యః | : 1. సూర్యమండల మధ్యవర్తి.<br>2. సూర్యునియందు స్వర్ణకాంతితో ప్రకాశించువాడు. |
| 40. | పుష్కరాక్షః | : తామరాకులను పోలిన కన్నులు కలవాడు, పుండరీకాక్షుడు. |
| 41. | మహాస్వనః | : పూజ్యమగు వేద శబ్దమునకు ప్రమాణమైనవాడు |
| 42. | అనాదినిధనః | : పుట్టుక, మరణము లేనివాడు. |
| 43. | ధాతా | : బ్రహ్మను సృష్టించినవాడు. |

44. విధాతా : 1. ఆగర్భమగు బ్రహ్మనావిర్భవింప జేయువాడు
2. కర్మలు, కర్మ ఫలములు పుట్టించువాడు.

45. ధాతురుత్తమః : 1. చతుర్ముఖబ్రహ్మ కంటె ఉత్తముడు.
2. సర్వ ధాతువులలో ఉత్తమమైన ధాతువు తానే అయినవాడు.

46. అప్రమేయః : ఏవిధమైన ప్రమాణములకు అందనివాడు.

47. హృషీకేశః : (హృషీకములు - ఇంద్రియములు) ఇంద్రియముల నిగ్రహించువాడు.

48. పద్మనాభః : బ్రహ్మకు జన్మస్థలమైన పద్మము నాభియందు కలవాడు.

49. అమరప్రభుః : బ్రహ్మాది దేవతలకు ప్రభువు.

50. విశ్వకర్మా : విశ్వమును నిర్మించినవాడు.

51. మనుః : సంకల్పముచేతనే సమస్తమును సృష్టించువాడు

52. త్వష్ఠః : నామరూపాది విభజనచే దేవమానవుల జన్మలను విభజించువాడు.

53. స్థవిష్టః : సమస్త భూతజాలము సూక్ష్మ స్థూల రూపములుగ నుండు విశ్వరూపుడు.

54. స్తవిరోధ్రువః : 1. స్థిరముగానుండువాడు.
2. సనాతనుడు. శాశ్వతుడు.

55. అగ్రాహ్యః : గ్రహింపనలవి కాని వాడు (ఇంద్రియ మనో బుద్ధులచే గ్రహింపనలవి కాని వాడు.)

56. శాశ్వతః : సర్వ కాలములయందు ఉండువాడు, సృష్టి, స్థితి, సంహార, కారకుడు.

57. కృష్ణః : సచ్చిదానంద స్వరూపుడు, భక్తుల హృదయములను ప్రేమతో ఆకర్షించువాడు

58. లోహితాక్షః : 1. అంధకారమును తొలగించు అరుణకాంతి గల కన్నులు కలవాడు.
2. ఎర్రతామరల వంటి కండ్లుగలవాడు.

| | | |
|---|---|---|
| 59. | ప్రతర్ధనః | : ప్రళయ కాలమున సర్వము నశింప చేయువాడు. |
| 60. | ప్రభూతః | : జ్ఞాన, బల, ఐశ్వర్య, వీర్య, శక్తి, తేజము మొదలగు సర్వగుణ సమృద్ధి గలవాడు. |
| 61. | త్రికకుద్ధామః | : 1. ముల్లోకములకు ఆధార భూతుడు.<br>2. పరమపదము నివాసముగాగలవాడు. |
| 62. | పవిత్రమ్ | : పరిశుద్ధమొనర్చువాడు. |
| 63. | పరం మంగళః | : నిత్య కళ్యాణగుణములు కలవాడు, కళ్యాణ రూపుడు. |
| 64. | ఈశానః | : 1. సకలావస్థలలో సకలమునూ పాలించువాడు<br>2. సమస్తమునూ శాసించువాడు. |
| 65. | ప్రాణదః | : తనను సేవించుటకు తగిన ప్రాణశక్తి నొసగువాడు. |
| 66. | ప్రాణః | : 1. సమస్త విశ్వమునకు ప్రాణభూతుడు.<br>2. ప్రాణ శక్తి స్వరూపుడు. |
| 67. | జ్యేష్ఠః | : తరుగని ఐశ్వర్యసంపదచే పెద్దవాడు, మిక్కిలి కొనియాడదగినవాడు. |
| 68. | శ్రేష్ఠః | : అందరి కన్ననూ శ్రేష్ఠుడు. |
| 69. | ప్రజాపతిః | : సర్వులకూ అధిపతి అయినవాడు |
| 70. | హిరణ్యగర్భః | : 1. బంగారు మయమైన పరమ పదమున నివసించువాడు.<br>2. చతుర్ముఖ బ్రహ్మకు ఆత్మయై ఉన్నవాడు. |
| 71. | భూగర్భః | : విశ్వమునకు పుట్టినిల్లు అయినవాడు. |
| 72. | మాధవః | : లక్ష్మికి భర్తయైనవాడు. |
| 73. | మధుసూదనః | : 'మధు' అను రాక్షసుని సంహరించిన వాడు. |
| 74. | ఈశ్వరః | : 1. స్వేచ్ఛావిహారముగలవాడు.<br>2. సర్వశక్తి సంపన్నుడు. |
| 75. | విక్రమీ | : అమిత పరాక్రమము కలవాడు. |

76. ధన్వీ : దుష్టశిక్షణ, శిష్ట రక్షణ కొరకు శార్జమను ధనస్సును ధరించువాడు.

77. మేధావీ : సర్వజ్ఞుడు

78. విక్రమః : గరుడ వాహనుడు.

79. క్రమః : 1. సర్వవ్యాపి.
2. సంసార సాగరమును దాటించువాడు (క్రమణ–ఈదుట)

80. అనుత్తమః : అత్యుత్తముడు

81. దురాధర్షః : ఎంతటి బలవంతునికైన జయింప సాధ్యము కానివాడు.

82. కృతజ్ఞః : తనను ఆశ్రయించు భక్తులను స్మరించి ఆనందముతో రక్షించువాడు.

83. కృతి : తన అనుగ్రహముచే పుణ్య కర్మల చేయించువాడు.

84. ఆత్మవాన్ : తన వైభవమునందే ప్రతిష్ఠుడైన వాడు

85. సురేశః : దేవతలకు ప్రభువు.

86. శరణం : శరణమనిన వారిని రక్షించువాడు.

87. శర్మ : పరమానంద స్వరూపుడు

88. విశ్వరేత : విశ్వమునకు బీజమైనవాడు, మూల కారణమైనవాడు.

89. ప్రజాభవః : సకల భూతములు ఆవిర్భవించుటకు కారణభూతుడు

90. అహః : పగలు వలె ప్రకాశించువాడు.

91. సంవత్సరః : కాలస్వరూపుడు

92. వ్యాళః : భక్తులను సంస్కరించువాడు.

93. ప్రత్యయః : ప్రజ్ఞకు మూలమైనవాడు.

94. సర్వ దర్శనః : భక్తులకు తన మహిమను చూపువాడు.

95. అజః : జననము లేనివాడు.

96. సర్వేశ్వరః : 1. భక్తులందరి యందు నివసించువాడు.
2. శరణాగతులను రక్షించుటకు వేగముగా వచ్చువాడు.

97. సిద్ధిః : భక్తులకు నిధివలె సిద్ధముగ నుండువాడు.

98. సిద్ధః : సర్వకార్య ఫలములుతానై ఉన్నవాడు.

99. సర్వాదిః : సర్వ (ఫలములకూ) మూలమైన వాడు.

100. అచ్యుతః : నాశనము లేనివాడు, భక్తులను వదిలి యుండనివాడు.

101. వృషాకపిః : ధర్మము నుద్ధరించుటకు భూమిని జలము నుండిపైకి తెచ్చిన వరాహుదు.

102. అమేయాత్మ : 1. ఆశ్రితులను అనుగ్రహించుటలో పరిమితి లేనివాడు.
2. అపరిమితమైన స్వరూపము కలవాడు.

103. సర్వయోగ వినస్సృత : సర్వోపాయముల చేత పొందదగినవాడు.

104. వసుః : సర్వ ప్రాణుల యందును ప్రీతితో నివసించువాడు

105. వసుమనాః : ఏవిధమైన వికారములకు లోనుగాని పరమ శాంతిచిత్తుడు.

106. సత్యః : సత్య స్వరూపుడు.

107. సమాత్మా : ఏ విధమైన భేదదృష్టిలేనివాడు.

108. సమ్మితః : 1. తన భక్తులకు స్వాధీనమై యుండు వాడు.
2. భక్తులందరకూ తనవాడే అయన సమముడు

109. సమః : 1. అందరియందును సమముగా నుండువాడు.
2. సదా లక్ష్మీదేవితో కలసి ఉండువాడు.

110. అమోఘః : భక్తుల కోరికలను ఆలకించి ఫలము లిచ్చువాడు.

111. పుండరీకాక్షః : పద్మ నయనుడు, భక్తులకు నేత్రముల వంటివాడు

112. వృషకర్మా : ధర్మ కార్యములు నిర్వహించువాడు.

113. వృషాకృతిః : ధర్మము కొరకు అవతరించు ధర్మస్వరూపుడు.

114. రుద్రః : దుఃఖమును పారద్రోలి భక్తులను ఆనందతన్మయులుగా చేయువాడు.

115. బహుశిరాః : అనేక శిరముల కల ఆదిశేషునిగ అవతరించినవాడు.

116. బభ్రుః : అనంతుడై లోకములను భరించువాడు.

117. విశ్వయోనిః : 1. తనను ఆశ్రయించిన వారిని తనతో సమానులుగ జేయువాడు.

2. విశ్వమునకు కారణమైనవాడు

118. శుచిశ్రవాః : శుభప్రదమైన, శ్రవణమాత్రముననే పవిత్రులను చేయగల దివ్య నామములు కలవాడు. భక్తుల పవిత్ర వాక్కులు వినువాడు.

119. అమృతః : అమృతమువలె భక్తులకు నిత్య భోగమైన వాడు.

120. శాశ్వత స్థాణుః : శాశ్వతుడు, స్థిరుడై భక్తులకు నిత్య భోగ్యమైన వాడు.

121. వరారోహః : ఏ స్థానము చేరిన పిమ్మట మరల తిరిగి జన్మించరో అట్టి పరమోత్కృష్ట స్థానము కలవాడు.

122. మహాతపాః : ఉత్కృష్టమైన జ్ఞానము కలవాడు.

123. సర్వగః : సర్వాంతర్యామి.

124. సర్వవిద్భానుః : సర్వముతెలిసి వికారము చెందక ప్రకాశించువాడు.

125. విష్వక్సేనః : దశదిశలందు శరణుకోరినవారికొరకు రక్ష్యవర్గము కలవాడు.

126. జనార్దనః : భక్తుల శత్రువులను పారద్రోలువాడు. భక్తుల రక్షణలో విఘ్నములు కలిగించు వారిని పరిమార్చువాడు.

127. వేదః : వేద రూపుడు.

128. వేదవిత్ : వేదార్థమును తెలిసిన వాడు

129. అవ్యంగః : వేదాంగములు తానే అయినవాడు

130. వేదాంగః : వేదములే అంగములుగా కలవాడు

131. వేదవిత్ : వేదార్థములను అనుష్ఠింప జేయువాడు.

132. కవిః : 1. రమ్యముగా కన్పించువాడు.

2. సకలము దర్శించువాడు.

133. లోకాధ్యక్షః : లోకములకు స్వామి, త్రిలోకాధిపతి

134. సురాధ్యక్షః : దేవాది దేవుడు

135. ధర్మాధ్యక్షః : సకల ధర్మములకు అధిపతి

136. కృతాకృతః : 1. ప్రవృత్తి నివృత్తి ధర్మములచే జీవులకు నిత్యఫలము నిచ్చువాడు.
2. కారణరూపమున అవ్యక్తమైన వాడు, కార్యరూపమున వ్యక్తమైనవాడు.

137. చతురాత్మా : వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ రూపములను ధరించువాడు

138. చతుర్వ్యూహః : పై నాలుగు వ్యూహములతో బాటు జాగ్రత్ స్వప్న సుషుప్తి తుర్యావస్థలను గూడ దాల్చువాడు.

139. చతుర్దంష్ట్రః : పరవాసుదేవ స్వరూపమున నాలుగు కోరపండ్లు కలవాడు

140. చతుర్భుజః : నాలుగు భుజములు కలవాడు (శంఖ, చక్ర, గద, పద్మములతో విరాజిల్లు నాలుగు భుజములు కలవాడు)

141. భ్రాజిష్ణుః : 1. ఉపాసకులకు గోచరించువాడు
2. పరిశుద్ధ సుప్రకాశ చైతన్యుడు.

142. భోజనం : 1. ఉపాసకులచే అనుభవించబడువాడు
2. సకల అనుభూతులు తానే అయిన వాడు

143. భోక్తా : భక్తులు ప్రీతితో నొసంగు దానిని అమృతము వలె స్వీకరించువాడు.

144. సహిష్ణుః : గొప్ప సహనము కల్గి, భక్తుల తప్పులను క్షమించువాడు.

145. జగదాదిజః : సృష్ట్యారంభమునకు పూర్వమే ఉన్నవాడు

146. అనఘః : పాపరహితుడు, పాప దూరుడు.

147. విజయః : బ్రహ్మ రుద్రాదుల విజయములకు గూడ కారణమైనవాడు.

148. జేతా : బ్రహ్మాదులను తన కధీనముగా నుంచువాడు.

149. విశ్వయోనిః : విశ్వమే తన మహత్తుకు కారణమైన వాడు

150. పునర్వసుః : బ్రహ్మాదులకు సహితము అంతర్యామి.

151. ఉపేంద్రః : ఇంద్రునికన్నా గొప్పవాడు, ఇంద్రియములకు అగోచరుడు.

152. వామనః : ఇంద్ర రక్షణకు వామనావతారము దాల్చినవాడు.

153. ప్రాంశుః : పిమ్మట త్రివిక్రముడై అంతటా పెరిగినవాడు

154. అమోఘః : మహదాశయముతో, అమోఘమైన పరిణామములు కలుగు పనులుచేసెడివాడు.

155. శుచిః : 1. ప్రత్యుపకారమేమియు కోరని పరిశుద్ధుడు.
2. భక్తులను పవిత్రము చేయువాడు.

156. ఊర్జితః : బలిచక్రవర్తిని పాతాళమునకు త్రొక్కిన మహాబలవంతుడు.

157. అతీంద్రః : ఇంద్రుని మించినవాడు.

158. సంగ్రహః : సమస్తమును తనలోనే ఒక్కచోటికి సంగ్రహించుటచే, భక్తులచే సులభముగా సేవింపదగినవాడు.

159. సర్గః : భక్తులననుగ్రహించుటకు తననుతానే సృష్టించుకొనువాడు

160. ధృతాత్మా : సర్వాత్మలను ధరించువాడు.

161. నియమః : భక్తుల శత్రువులను నిగ్రహించువాడు.

162. యమః : జీవుల హృదయములందు అంతర్యామియై నడిపించువాడు.

163. వేద్యః : మోక్షము కోరువారికి తెలియవలసిన వాడు.

164. వైద్యః : భవరోగబంధన విమోచకమగు ఔషధ విద్యయందు ప్రవీణుడు.

165. సదాయోగీ : భక్తులకు సదా మోక్షము ప్రసాదించుటకు మేల్కొని యుండువాడు.

166. వీరహా : నాస్తికులను చంపువాడు.

167. మాధవః : 1. "మా"యను పరబ్రహ్మ విద్యను ప్రవర్తింప జేయువాడు.
2. ఆత్మజ్ఞానము ప్రసాదించువాడు.

168. మధుః : భక్తులకు మధుర మకరందము వంటివాడు.

169. అతీంద్రియః : ఇంద్రియములకు అతీతుడు.

170. మహామాయః : నాస్తికులయెడ వైష్ణవమాయ ప్రయోగించు వాడు
171. మహోత్సాహః : భక్తులననుగ్రహించుటకు పరమోత్సాహము కలవాడు
172. మహాబలః : మహాబలవంతుడు, బలవంతులకు బలవంతుడు
173. మహాబుద్ధిః : సర్వజ్ఞమైన జ్ఞానము కలవాడు
174. మహావీర్యః : జగత్కారణుడైనను వికారము నొందనివాడు
175. మహాశక్తిః : మహాశక్తి మంతుడు
176. మహాద్యుతిః : స్వయంప్రకాశము గలవాడు
177. అనిర్దేశ్యవపుః : వర్ణింప శక్యము కాని దివ్యమంగళ విగ్రహుడు
178. శ్రీమాన్ : దివ్యాభరణ భూషితుడు
179. అమేయాత్మా : దివ్య గాంభీర్య గుణ సంపన్నుడు
180. మహాద్రిధృక్ : క్షీరసాగర మథనమున మంధరపర్వతమును ఎత్తినవాడు
181. మహేష్వాసః : అతిమనోహరముగా బాణములను ప్రయోగించువాడు
182. మహీభర్తా : భూమిని జలప్రళయము నుండి ఎత్తి రక్షించినవాడు
183. శ్రీనివాసః : శ్రీమహాలక్ష్మికి నివాసస్థానము తన హృదయముగా కలవాడు
184. సతాంగతిః : సన్మార్గులకు పరమగతి అయినవాడు
185. అనిరుద్ధః : ఎవ్వరిచేతనూ అడ్డగింప శక్యము కానివాడు
186. సురానందః : దేవతలకు ఆనందము నొసగువాడు
187. గోవిందః : దేవతల స్తుతి వాక్యములకు లక్ష్యమైన వాడు
188. గోవిదాంపతిః : వేదవేత్తలను గాపాడువాడు
189. మరీచిః : తేజోవంతులలో దివ్య తేజోవంతుడు
190. దమనః : తన దివ్య తేజస్సుచే ప్రాణుల సమస్త తాపములను హరించువాడు
191. హంసః : భక్తులకు సంసార భయమును పోగొట్టువాడు
192. సుపర్ణః : జ్ఞాన కర్మలను అందమైన రెక్కల నధిరోహింపచేసి సంసార సాగరమును తరింప జేయువాడు

193. భుజగోత్తమః : ఆదిశేష శయనుడు

194. హిరణ్యనాభః : బంగారము వంటి నాభిన బ్రహ్మకు పుట్టుక నిచ్చినవాడు

195. సుతపాః : బదరీక్షేత్రమున నరనారాయణ రూపమున మహాతపము ఆచరించువాడు

196. పద్మనాభః : బ్రహ్మను గన్నట్టి పద్మము నాభి యందు గలవాడు.

197. ప్రజాపతిః : బ్రహ్మాది ప్రజలకు స్వామి

198. అమృత్యుః : మరణము లేనివాడు

199. సర్వదృక్ : విశ్వదర్శియై మహాజ్ఞానముతో జీవులు చేయు సర్వకర్మలు చూచువాడు

200. సింహః : నరసింహవతారుడు

201. సంధాతా : 1. జీవుల కర్మములను, ఫలములను సంధానము చేయువాడు.
2. నిత్యము ఆశ్రితులను చేరదీయువాడు.

202. సంధిమాన్ : భక్తులతో సదా కూడిఉండు వాడు

203. స్థిరః : భక్తుల తప్పులను జూచియు విడువక స్థిరముగా నుండువాడు

204. అజః : అందరివలె జన్మింపని వాడు (స్తంభము నుండి ఆవిర్భవించిన నరసింహావతారము ఉదాహరణము)

205. దుర్మర్షణః : అసురలకు భరింపశక్యము గానివాడు

206. శాస్తా : దుష్టులను శిక్షించువాడు

207. విశ్రుతాత్మ : తన విశేష కార్యముల వలన శ్రవణము చేయబడువాడు

208. సురారిహా : దేవతల శత్రువులను సంహరించువాడు

209. గురుః : సర్వులకు సర్వ విద్యలూ నేర్పు భగవానుడు

210. గురూత్తమః : ఆచార్యులకు పరమాచార్యుడు

211. ధామః : సకల జీవులు చేరవలసిన పరమోత్కృష్ట స్థానము, ప్రళయమున చరాచరాధార భూతుడు.

| | | |
|---|---|---|
| 212. సత్యః | : | సత్య స్వరూపుడు |
| 213. సత్య పరాక్రమః | : | సత్య నిరూపణలో అమోఘమైన పరాక్రమము కలవాడు |
| 214. నిమిషః | : | భక్తుల శత్రువులందు దయ చూపనివాడు |
| 215. అనిమిషః | : | భక్త రక్షణలో సదా మేలుకొని ఉండువాడు |
| 216. స్రగ్వీ | : | వైజయంతి అను పూల హారమును ధరించినవాడు |
| 217. వాచస్పతి-రుదారధీః | : | వేద వాక్యార్థములకు స్వామియై పరమోత్కృష్టమైన జ్ఞానము కలవాడు. |
| 218. అగ్రణి | : | భక్తులకు ఉత్తమగతిని చూపి నడుపువాడు |
| 219. గ్రామణి | : | సకల భూత నాయకుడు, సత్య సూరులకు నాధుడు |
| 220. శ్రీమాన్ | : | పరిపూర్ణ జ్ఞాన స్వరూపుడు, అనంత తేజో సంపన్నుడు, అవ్యయ ఐశ్వర్యముచే ప్రకాశించువాడు. |
| 221. న్యాయః | : | సత్యజ్ఞానమును పొందుటకు కావలిసిన న్యాయము, తర్కము, యుక్తి తానే అయినవాడు. |
| 222. నేతా | : | భక్తులను తన నేతృత్వముతో సన్మార్గ మోక్ష మార్గములకు చేర్చువాడు |
| 223. సమీరణః | : | ప్రాణమునకు కావలిసిన వాయువు తానే అయి ఉన్నవాడు |
| 224. సహస్రమూర్ధా | : | సహస్ర శిరస్సులు కలవాడు |
| 225. విశ్వాత్మా | : | విశ్వమంతకునూ అంతరాత్మ అయినవాడు |
| 226. సహస్రాక్షః | : | సమస్త దర్శన సమర్థములైన అనేక వేల కన్నులు కలవాడు |
| 227. సహస్రపాత్ | : | అనేక పాదములు కలవాడు |
| 228. ఆవర్తనః | : | సంసార చక్రమును సదా నడుపువాడు |
| 229. నివృత్తాత్మా | : | 1. నిత్య విభూతి యనెడు స్వరూపము గలవాడు<br>2. సంసార బంధములకు అతీతుడు. |
| 230. సంవృతః | : | 1. తమో గుణముచే మూఢులగు వారికి కన్పించనివాడు.<br>2. అజ్ఞానులైన మానవుల దృష్టికి మృగ్యుడైఉన్నవాడు. |

231. సంప్రమర్దనః : భక్తుల అజ్ఞానాంధ కారమును తొలగించువాడు

232. అహస్సంవర్తకః : సూర్యుడు తానే అయి, రాత్రింబవళ్ళు కల్పించుచూ, కాలచక్రమును ప్రవర్తింప చేయువాడు.

233. వహ్నిః : యజ్ఞమున అర్పించు హవిస్సు దేవతలకు అందించి వారిచ్చు ఫలములను జీవులకు అందించు అగ్నిదేవుడు తానై సమస్తమును వహించువాడు.

234. అనిలః : ప్రకృతిలో వాయురూపుడై, ప్రాణులలో ప్రాణరూపమై, అందరను జీవింప జేయువాడు.

235. ధరణీధరః : భూమిని ధరించినాడు, భూ భారమును భరించువాడు

236. సుప్రసాదః : అనంతమైన దయగలవాడు.

237. ప్రసన్నాత్మా : సర్వకాల సర్వావస్తలయందు ప్రసన్నుడు. రాగాదులు లేని మనస్సుకలవాడు.

238. విశ్వ సృట్ : విశ్వమును సృష్టించువాడు

239. విశ్వభుక్ : విశ్వమును జీవరూపమున తానే అనుభవించువాడు

240. విభుః : విశ్వమునకు ప్రభువు

241. సత్కర్త : సజ్జనులను సత్కరించువాడు

242. సత్కృతః : ఉత్తముల చేత కూడా ఉత్తముడుగా పూజింపబడువాడు

243. సాధుః : భక్తులుకోరిన పనులన్నిటిని చేయువాడు

244. జహ్నుః : భక్తిహీనులకు కనిపింపని వాడు

245. నారాయణః : సమస్త వస్తువులన్నిటికి ఆధారమైనవాడు, నిర్వాహకుడు

246. నరః : 1. నిత్యమగు చేతనా చేతనములకు విభూతిగా కలవాడు
2. జీవులను కర్మానుసారము ఉత్తమగతికి నడుపువాడు

247. అసంఖ్యేయః : అనంతమైన నామ రూపాదులు కలవాడు

248. అప్రమేయాత్మ : కొలవ శక్యము గాని స్వరూపాదులు కలవాడు. ఎవ్విధమైన జ్ఞానము చేతను పూర్తిగా అర్థము అవనివాడు.

249. విశిష్టః : సర్వమును అతిశయించి ఉన్నవాడు

250. శిష్టకృత్ : భక్తులను తనకు అనుకూలింప జేసుకొనువాడు

251. శుచిః : అట్లనుకూలము గావించుకొను నిర్మలమైన కాంతి కలవాడు

252. సిద్ధార్థః : పొందదగినదంతయు పొందినవాడు.

253. సిద్ధ సంకల్పః : సంకల్పములన్నియు సిద్ధించినవాడు

254. సిద్ధిదః : సిద్ధిని ఇచ్చువాడు

255. సిద్ధిసాధనః : కార్యసిద్ధికనుకూలించు సాధన సంపత్తి తానే అయినవాడు

256. వృషాహీ : అనేక వృషాహముల (వృషాహము – ధర్మ దివసములు) ద్వారా సేవింపబడువాడు

257. వృషభః : భక్తుల తాపార్తి తీరుటకు కటాక్షామృతమును వర్షించువాడు

258. విష్ణుః : భక్తాభీష్టప్రదానమునకు సర్వత్రా వ్యాపించి యున్నవాడు

259. వృష పర్వాః : తనను పొందుటకు వర్ణాశ్రమ ధర్మములను సోపానములుగ నిర్మించినవాడు

260. వృషోదరః : సృష్టి చేయునపుడు ప్రజలను వర్షముగా తన ఉదరము నుండి పుట్టించినవాడు

261. వర్ధనః : ఆశ్రితులైన వారి శ్రేయమును వృద్ధి నొందించువాడు

262. వర్ధమానః : అన్ని రూపములు తనవై వృద్ధి నొందువాడు

263. వివిక్తః : లోకోత్తర చరిత్రుడగుటచే ఏకాంతి అయిన వాడు

264. శ్రుతిసాగరః : వేదములకు సాగరము వంటివాడు

265. సుభుజః : జగద్రక్షణ కొరకు మంచి భుజములు కలవాడు

266. దుర్ధరః : ఇతరులోర్వలేని భుజవేగము కలవాడు

267. వాగ్మీ : వేదవాక్కులే తానయిన వాడు

268. మహేంద్రః : పరమైశ్వర్యముతో ప్రకాశించువాడు

269. వసుదః : భక్తుల అవసరములకు సకాలములో షడ్గుణైశ్వర్య సంపదలనే ధనము నిచ్చువాడు

270. వసుః : తాను ఇచ్చు ధనము కూడా తానే అయినవాడు

271. నైకరూపః : ఒకేరూపము అనికాక అనేక అవతారములు కలవాడు

272. బృహద్రూపః : వరాహ, నారసింహ, త్రివిక్రమ వంటి బ్రహ్మాండ స్వరూపములు కలవాడు

273. శిపివిష్టః : సూర్యకిరణ ప్రతాపము తానై ఉన్నవాడు, కిరణ జాలముతో అంతటా వ్యాపించిన వాడు

274. ప్రకాశనః : భక్తులకు తనరూపము ప్రకాశింప చేయువాడు

275. ఓజస్తేజో- : ఓజస్సు (ప్రాణబలము), తేజస్సు (కాంతి), ద్యుతి (బుద్ధి) కలసి ఉన్నవాడు ద్యుతిధరః

276. ప్రకాశాత్మా : తేజోమయ స్వరూపమైన భగవానుడు

277. ప్రతాపనః : సూర్యాగ్నుల రూపమున వెలుతురును, జీవులలో ఉష్ణము కలిగించి కాపాడువాడు

278. ఋద్ధః : ధర్మ, జ్ఞాన, వైరాగ్యములచే సర్వసమృద్ధుడు

279. స్పష్టాక్షరః : తన మహిమను దెలుపు వేదాక్షరములు కలవాడు

280. మంత్రః : తనను ధ్యానించు వారిని రక్షించువాడు

281. చంద్రాంశుః : సంసార తాపముచే బాధ పడుచున్నవారికి చంద్ర కిరణములవలె చల్లదనము ఇచ్చువాడు

282. భాస్కరద్యుతిః : సూర్యతేజుడు

283. అమృతాంశూద్భవః : చంద్రుని తనమనస్సు నుండి పుట్టించిన వాడు

284. భానుః : సూర్యునకు తేజస్సు నొసగువాడు

285. శశిబిందుః : చెడుదారినిపడి తిరుగు వారిని నశింప చేయువాడు

286. సురేశ్వరః : దేవతలకు ప్రభువు

287. ఔషధః : సంసార విషమును తొలగించు ఔషధము వంటివాడు

288. జగత స్సేతుః : ప్రపంచమునకు జీవునకు వంతెన వంటి వాడు

289. సత్య ధర్మ పరాక్రమః : సత్యమైన ధర్మ, పరాక్రములు కలవాడు

290. భూత భవ్య భవన్నాధః : భూత, వర్తమాన, భవిష్యత్ కాలములలోనూ సర్వలకూ ప్రభువు.

291. పవనః : వాయువునకు శక్తి కలిగించువాడు

292. పావనః : గంగాదులచే ప్రపంచమును పవిత్రముగా చేయువాడు

293. అనలః : తృప్తిలేని దయగలవాడు

294. కామహా : భక్తుల ఇతర కామములను అంతము చేయువాడు

295. కామ కృత్ : భక్తుల అభీష్టములను తీర్చి, మోక్షము అనుగ్రహించువాడు

296. కాంతః : అతి మనోహర రూపుడు

297. కామః : చతుర్విధ పురుషార్థములను అభిలషించు వారిచే కోరబడినవాడు

298. కామప్రదః : భక్తుల కోర్కెలను తీర్చువాడు

299. ప్రభుః : సకల ప్రాణులకు అధిష్ఠాతయైన వాడు

300. యుగాదికృత్ : ప్రళయానంతరము మరల యుగాదిని కలిగించువాడు

301. యుగావర్తః : యుగ చక్రము నడుపువాడు

302. నైకమాయః : అనేక మాయారూపములతో అనేక ఆశ్చర్యకరమైన చరిత్రలు కలవాడు

303. మహాశనః : కల్పాంతమందు సర్వము భక్షించువాడు

304. అదృశ్యః : ఇంద్రియ, మనో బుద్ధులకు కనరాని, ఊహింపశక్యము గాని చరిత్ర గలవాడు

305. వ్యక్తరూపః : యోగముచే కనిపించు రూపము గలవాడు

306. సహస్రజిత్ : వేలకొలది యుగముల పాటు శయనించియే జయించిన వాడు

307. అనంతజిత్ : తన అనంత మహిమలు ఇతరులెరుగజాలనట్టివాడు

308. ఇష్టః : సర్వ ప్రాణులకు ప్రియమయిన వాడు

309. అవిశిష్టః : సర్వములను తల్లి వలె రక్షించువాడు

310. శిష్టేష్టః : శిష్టులైన జ్ఞానులకు ఇష్టుడు

311. శిఖండీ : పరమతేజస్సను శిఖరముచే ప్రకాశించువాడు

312. నహుషః : తన మాయచే జీవులను సంసారమందు బంధించువాడు

313. వృషః : భక్తుల తాపము తీరునటుల తన కాంతిచే చల్లగా వర్షించువాడు

314. క్రోధహా : భక్తులలో క్రోధము హరించువాడు

315. క్రోధకృత్ కర్తా : 1. క్షత్రియులకు కోపమును కలిగించువాడు
2. కార్తవీర్యార్జునుని ఖండించినవాడు

316. విశ్వబాహుః : దుష్టశిక్షణకై విశ్వమంతయు వ్యాపించి ఉన్న బాహువులు కలవాడు

317. మహీధరః : భూభారము తొలగించి భూమిని ధరించినవాడు

318. అచ్యుతః : ఐశ్వర్యము విడువని వాడు

319. ప్రథితః : సృష్టి, స్థితి, లయ మొదలగు కార్యములచే ప్రఖ్యాతి గాంచినవాడు

320. ప్రాణః : తనను ఆశ్రయించిన వారికి ప్రాణస్వరూపుడు

321. ప్రాణదః : దేవతలకు బలము నొసగినవాడు

322. వాసవానుజః : ఇంద్రుని పిమ్మట పుట్టినవాడు

323. అపాంనిధిః : సాగరము వలె నీటికి నెలవైనవాడు

324. అధిష్ఠానమ్ : సర్వమునకు అధారమైనవాడు, సాగర మథన సమయమున మందర పర్వతమున కాధారమైనవాడు

325. అప్రమత్తః : భక్తరక్షణలో జాగరూకుడు

326. ప్రతిష్ఠితః : తన మహిమయందే ఆధారపడి ఉన్నవాడు, మరే విధమైన ఆధారము అవసరములేనివాడు

327. స్కందః : అసుర సంహారి

328. స్కందధరః : కుమార స్వామిని (దేవసేనాపతి) తన విభూతిగా ధరించువాడు

329. ధుర్యః : సర్వజీవుల ఉత్పత్తి, భారములు మోయువాడు

330. వరదః : దేవతలకు గూడ వరముల నొసగువాడు

| | | |
|---|---|---|
| 331. వాయువాహనః | : | సప్త వాయువులను బ్రహ్మాండమంతటను ప్రవర్తింప చేయువాడు |
| 332. వాసుదేవః | : | అంతటను నిండి ఉన్నవాడు |
| 333. బృహద్భానుః | : | తన కిరణములచే విశ్వమును ప్రకాశింపచేయువాడు |
| 334. ఆదిదేవః | : | సృష్టికి ఆది కారణమైన వాడు |
| 335. పురందరః | : | త్రిపురములను ధ్వంసము చేసినవాడు |
| 336. అశోకః | : | శోకము నుండి లోకమును రక్షించువాడు |
| 337. తారణః | : | సంసార సాగరమును దాటించువాడు |
| 338. తారః | : | భయము నుండి రక్షించువాడు |
| 339. శూరః | : | పరాక్రమము కలవాడు, అపజయమెరుగని వాడు |
| 340. శౌరిః | : | శూరుడను వసుదేవ పుత్రుడు |
| 341. జనేశ్వరః | : | జనులందరికినీ ప్రభువు |
| 342. అనుకూలః | : | సర్వులకు అనుకూలుడైనవాడు, భక్తవ శంకరుడు |
| 343. శతావర్తః | : | ధర్మ రక్షణార్థము అనేక పర్యాయములు ఆవిర్భవించిన వాడు |
| 344. పద్మీ | : | పద్మమును ధరించువాడు |
| 345. పద్మ నిభేక్షణః | : | భక్తుల శ్రమను హరించు పద్మముల వంటి నేత్రములు కలవాడు |
| 346. పద్మనాభః | : | పద్మము వంటి నాభి గలవాడు |
| 347. అరవిందాక్షః | : | తామరపూరేకుల వలె అందమైన కన్నులు కలవాడు |
| 348. పద్మగర్భః | : | హృదయ కమలమున ధ్యానించ దగినవాడు, భక్తుల హృదయాలలో ఉన్నవాడు |
| 349. శరీరభృత్ | : | తన దివ్య గుణాదులచే భక్తుల శరీరములను పోషించి, రక్షించువాడు |
| 350. మహర్ధిః | : | మహాశక్తి, సంపద మొదలగు మహావిభూతులు కలవాడు |
| 351. ఋద్ధః | : | భక్తుల సమృద్ధియే తన సమృద్ధిగా గలవాడు |

352. వృద్ధాత్మా : పురాతనుడు, పెరిగిన దివ్యాత్మ స్వరూపుడు

353. మహాక్షః : గరుడుని వాహనముగా గలవాడు

354. గరుడధ్వజః : తన ధ్వజము నందు గరుడ చిహ్నము కలవాడు

355. అతులః : సాటిలేనివాడు

356. శరభః : ప్రతికూలురను శిక్షించువాడు

357. భీమః : సర్వులూ భయపడువాడు

358. సమయజ్ఞ : భక్తులకు అభయమునొసగు కాలము తెలిసినవాడు

359. హవిర్హరిః : యజ్ఞములలో హవిర్భాగమును గ్రహించువాడు

360. సర్వలక్షణ లక్షణ్యః : సర్వ ప్రమాణములచే సిద్ధించు జ్ఞానము చేత నిర్ణయించ బడినవాడు

361. లక్ష్మీవాన్ : లక్ష్మీదేవి నివసించు వక్షము కలవాడు

362. నమితింజయః : యుద్ధమున సదా జయించువాడు

363. విక్షరః : భక్తులయందు తరుగని వాత్సల్యము గలవాడు

364. రోహితః : ఎరుపు రంగు తిరిగిన శరీర వర్ణము గలవాడు

365. మార్గః : భక్తులు తరించుటకు మార్గము తానే అయిన వాడు

366. హేతుః : భక్తుల ఇష్ట ప్రాప్తికి కారణమైన వాడు

367. దామోదరః : త్రాడు తన ఉదరమున యశోదమ్మచే కట్టించుకొనిన బాలకృష్ణుడు

368. సహః : సహనశీలుడు

369. మహీధరః : భూమిని భరించువాడు

370. మహభాగః : గొప్ప సౌభాగ్యము గలవాడు

371. వేగవాన్ : తన ఐశ్వర్య శక్తిచే అద్వితీయ వేగము కలవాడు

372. అమితాశనః : ప్రళయమున అమితమైన ఆకలి కలవాడై, సర్వము భక్షించువాడు

373. ఉద్భవః : సంసార బంధనము తొలగించువాడు

| | |
|---|---|
| 374. క్షోభణః | : ప్రళయమందు కల్లోలము కలిగించువాడు |
| 375. దేవః | : సృష్ట్యాదులతో క్రీడించువాడు |
| 376. శ్రీగర్భః | : సకల ఐశ్వర్యములు తనయందే కలవాడు |
| 377. పరమేశ్వరః | : లక్ష్మీనాథుడగుటచే పరమైశ్వర్యము గలవాడు |
| 378. కరణమ్ | : తను పొందదలచిన వారికి తానే సాధనమైనవాడు |
| 379. కారణమ్ | : ఇంద్రియాదులచే ఆయా కార్యములు చేయించువాడు |
| 380. కర్తా | : భక్తుల సుఖదుఃఖములను తానుకూడ అనుభవించువాడు |
| 381. వికర్తా | : జీవులతోబాటు వారి సుఖదుఃఖములకు తానుగూడ హర్షశోకాది వికారములు పొందువాడు |
| 382. గహనః | : బుద్ధిచే గ్రహింపశక్యము కానివాడు |
| 383. గుహః | : లోకములను కాపాడువాడు |
| 384. వ్యవసాయః | : తేజశ్చక్రమును బంధించుకొనియుండువాడు |
| 385. వ్యవస్థానః | : కాలచక్రమువలె సర్వ వ్యవహారములను యధావిధిగా నడుపువాడు |
| 386. సంస్థానః | : జీవులకు పరమ గమ్యస్థానము |
| 387. స్థానదః | : జీవులకు పరమపద స్థానమును ఇచ్చువాడు (జీవుల కర్మానుసారము) |
| 388. ధృవః | : ధృవునకు తన స్థానము నిచ్చి శాశ్వతము గావించిన వాడు |
| 389.పరర్ధిః | : ఉత్కృష్టమైన కళ్యాణ గుణములు కలవాడు |
| 390. పరమ స్పష్టః | : స్పష్టమైన పరతత్వ జ్ఞానముచే అందరికిని తెలియబడువాడు |
| 391. తుష్టః | : పరమానంద స్వరూపుడు, రామాద్యావతారముతో పరమ సంతృప్తిని పొందినవాడు |
| 392. పుష్టః | : సకలగుణ పరిపూర్ణుడు |
| 393. శుభేక్షణః | : మోక్షమును అనుగ్రహించు దివ్య వీక్షణము కలవాడు |

| | | |
|---|---|---|
| 394. రామః | : | అందరను రమింప జేయువాడు,యోగులకు సదా పరమానందము నొసగువాడు |
| 395. విరామః | : | సకలజీవులు తనయందే విశ్రాంతి నొందువాడు |
| 396. విరజోమార్గః | : | దోష రహిత మార్గము గలవాడు |
| 397. మార్గః | : | మోక్షమునకు మార్గము తానే అయినవాడు |
| 398. నేయః | : | ఆత్మజ్ఞానముచే జీవులను నడిపించి పరమాత్మతో చేర్చువాడు |
| 399. నయః | : | అందరినీ ఆకర్షించి సంసారిక మాయ నుండి జీవులను నడిపించి పరమపదస్థితికి కొనిపోవువాడు |
| 400. అనయః | : | తనను నడుపువాడు మరొకడు లేనివాడు |
| 401. వీరః | : | పరాక్రమం కలవాడై రాక్షసులను పారద్రోలువాడు |
| 402. శక్తిమతాం శ్రేష్టః | : | శక్తిమంతులలో శ్రేష్ఠుడు |
| 403. ధర్మః | : | ధర్మ స్వరూపుడు |
| 404. ధర్మ విదుత్తమః | : | ధర్మము తెలిసిన వారిలో శ్రేష్ఠుడు |
| 405. వైకుంఠః | : | విఘ్నములను తొలగించి భక్తులను తన చెంతకు చేర్చుకొనువాడు |
| 406. పురుషః | : | సర్వము కంటే పూర్వము ఉన్నవాడై సకలపాపములను నశింపచేయువాడు |
| 407. ప్రాణః | : | ప్రాణరూపమున చేష్ట కల్గించువాడు |
| 408. ప్రాణదః | : | ప్రళయకాలమున ప్రాణులను సంహరించువాడు |
| 409. ప్రణవః | : | సకల చరాచరములచే నమస్కరింప బడువాడు |
| 410. పృథుః | : | ఘనమైన కీర్తి కలవాడు |
| 411. హిరణ్య గర్భః | : | తనను ధ్యానించు వారి హృదయములందు హిరణ్యము వలె ప్రకాశించువాడు |
| 412. శత్రుఘ్నః | : | ఉపాసకుల అంతశ్శత్రువులైన కామాది అరిషడ్వర్గములను సంహరించువాడు |

| | | |
|---|---|---|
| 413. వ్యాప్తః | : | సర్వత్రా వ్యాపించియున్నవాడు |
| 414. వాయుః | : | 1. భక్తులుండు స్థానమునకు తానే యేగువాడు.<br>2. వాయు రూపమున సకలమునకు సకలమును పోషించువాడు |
| 415. అధోక్షజః | : | అమృతము వలె భక్తులెంత అనుభవించినను తరుగనివాడు |
| 416. ఋతుః | : | కాలరూపమై తెలియబడు ఋతువులై భాసించువాడు |
| 417. సుదర్శనః | : | తన దర్శనముచే ఎల్లరకూ శుభము కలిగించువాడు |
| 418. కాలః | : | సమస్తమును తనలో చేర్చుకొను కాలస్వరూపుడు |
| 419. పరమేష్ఠీ | : | స్వస్థానమగు వైకుంఠమున తన మహిమచే ప్రకాశించువాడు |
| 420. పరిగ్రహః | : | తన సంబధముచే భక్తులకు పరమపదమిచ్చువాడు |
| 421. ఉగ్రః | : | ఉగ్రరూపధారియై, సర్వమును తనయందు భయ భక్తులతో ఉంచువాడు, పాపులను శిక్షించువాడు |
| 422. సంవత్సరః | : | సర్వజీవులు తన యందే నివశించువాడు |
| 423. దక్షః | : | సమస్త కర్మలను సమర్ధతతో శీఘ్రముగా నిర్వహించువాడు |
| 424. విశ్రామః | : | జీవులకు పరమ విశ్రాంతి స్థానము తానై ఉన్నవాడు |
| 425. విశ్వదక్షిణః | : | 1. పుణ్యపాపశాలు రందరియందును దాక్షిణ్యము గలవాడు.<br>2. ఈ భూమినంతను దక్షిణగా బ్రాహ్మణులకు దానమిచ్చువాడు |
| 426. విస్తారః | : | సమస్త లోకములు తన యందే విస్తరించి ఉన్నవాడు, వేద ధర్మమును విస్తరింపజేయువాడు |
| 427. స్థావరః స్థాణుః | : | ధర్మ సంస్థాపన తరువాత శాంతి పొందువాడు |
| 428. ప్రమాణం | : | ప్రాణులకు హితాహితములు జెప్పు వేదస్వరూపుడు |
| 429. బీజమవ్యయం | : | అక్షయ బీజములు (ధర్మ సంబంధమైనవి) గలవాడు |

430. అర్థః : ఆనంద స్వరూపుడై అందరిచేత కోరబడువాడు, పురుషార్థమైనవాడు

431. అనర్థః : అర్థకాములు ప్రార్థింపని వాడు

432. మహాకోశః : క్షీణింపని మహానిధులు గలవాడు

433. మహాభోగః : భక్తులు కోరిన భోగము నిచ్చువాడు

434. మహాధనః : భక్తులకీయదగిన గొప్ప ఐశ్వర్యము కలవాడు

435. అనిర్విణ్ణః : భక్తులను మరలించు కొనుటలో నిర్వేదము నొందనివాడు

436. స్థవిష్ఠః : గ్రహగతులకు నెలవైన వాడు

437. అభూః : సర్వమునకు ఆధారమైన వాడు

438. ధర్మయూపః : ధర్మతత్త్వమే శిరస్సుగా గలవాడు

439. మహామఖః : మహాయాగమును అవయవముగ గలవాడు

440. నక్షత్రనేమిః : జ్యోతిశ్చక్రమున ఇరుసైన వాడు

441. నక్షత్రీ : నక్షత్ర మండలము నంతను ధరించువాడు

442. క్షమః : సహన శీలుడై సర్వలోక భారమును వహించువాడు

443. క్షామః : అవాంతర ప్రళయమున కృశించియుండు వాడు

444. సమీహనః : సర్వభూత హితము కోరువాడు

445. యజ్ఞః : యజ్ఞ స్వరూపుడు

446. ఇజ్యః : యజ్ఞముచే ఇంద్రాది రూపమున ఆరాధింప బడువాడు

447. మహేజ్యః : మోక్ష ఫలము నిచ్చువాడు

448. క్రతుః : అగ్నిష్టోమాది యజ్ఞము చే ఆరాధించబడువాడు

449. సత్రమ్ : సత్రయాగముచే అర్చింపబడువాడు

450. సతాంగతిః : సజ్జనులకు పరమాశ్రమ స్థానమైన వాడు

451. సర్వదర్శీ : సకలము దర్శించువాడు, త్రికాలవేది

452. విముక్తాత్మా : 1. విషయములనుండి మనస్సును మరలించువాడు
2. స్వరూపతః ముక్తి పొందిన వాడు

| | | |
|---|---|---|
| 453. సర్వజ్ఞః | : | సర్వజ్ఞుడు |
| 454. జ్ఞానముత్తమమ్ | : | ఉత్తమమైన వైష్ణవధర్మమును, ఆత్మజ్ఞానమును తెలిసిన జ్ఞాన స్వరూపుడు |
| 455. సువ్రతః | : | శరణాగత రక్షణమును పవిత్రమైన వ్రతదీక్ష కలవాడు |
| 456. సుముఖః | : | ప్రసన్న వదనుడు |
| 457. సూక్ష్మః | : | సర్వవ్యాపియై గ్రహించుటకు వీలుకాని వాడు |
| 458. సుఘోషః | : | చక్కని ధ్వని కలవాడు, వేదరూప నాదముచే తెలియబడువాడు |
| 459. సుఖదః | : | పరమ సుఖములను అనుగ్రహించువాడు |
| 460. సుహృత్ | : | ప్రత్యుపకారము ఆశించక ఉపకారము చేయువాడు |
| 461. మనోహరః | : | భక్తుల మనస్సు హరించు ఆనందస్వరూపుడు |
| 462. జితక్రోధః | : | భక్తుల క్రోధమును జయించిన వాడు |
| 463. వీరబాహుః | : | భక్తుల శత్రువులను నిర్జయించుటకు పరాక్రమము కల బాహువులు కలవాడు |
| 464. విదారణః | : | దుష్టులను చీల్చి చెండాడు వాడు |
| 465. స్వాపనః | : | తన మాయచేత ప్రాణులను ఆత్మజ్ఞాన రహితులుగా చేసి, సమ్మోహ పరచువాడు |
| 466. స్వవశః | : | స్వతంత్రుడు, ఎవరికీ లొంగనివాడు |
| 467. వ్యాపి | : | సర్వత్ర వ్యాపించి ఉన్నవాడు |
| 468. నైకాత్మా | : | అనేక రూపములచే విరాజిల్లువాడు |
| 469. నైక కర్మ కృత్ | : | సృష్టి, స్థితి, లయ మొదలగు కార్యములనేకము చేయువాడు |
| 470. వత్సరః | : | సర్వము నందు వసించువాడు |
| 471. వత్సలః | : | భక్తులపై అపరిమిత వాత్సల్యము కలవాడు |
| 472. వత్సీ | : | ఆవుదూడ వలె భక్తులను కాపాడు కొనువాడు |

473. రత్నగర్భః : సాగరమువలె తన గర్భమున రత్నములు కలవాడు, సకల ఐశ్వర్యములు కలవాడు

474. ధనేశ్వరః : ధనములకు ప్రభువు, భక్తులు కోరినధనమును వెంటనే ఇచ్చువాడు

475. ధర్మగుప్ : ధర్మమును రక్షించువాడు

476. ధర్మకృత్ : ప్రజలను ధర్మనిష్ఠులుగా జేయువాడు

477. ధర్మీ : ధర్మమునకు ఆధారమైనవాడు

478. సత్ : పరిణామ రహితుడై, నిత్యుడైనవాడు, సత్యస్వరూపుడు

479. అసత్ : దుష్టులకు సంసారదుఃఖమును ఇచ్చువాడు

480. క్షరః : క్షరమగు భూతములు కూడా తానే అయినవాడు

481. అక్షరః : క్షరమగు ప్రపంచమున అవినాశియై భాసిల్లువాడు

482. అవిజ్ఞాతా : భక్తుల దోషములను గమనింపనివాడు

483. సహస్రాంశుః : నిరవధిక జ్ఞాన సంపన్నుడు

484. విధాతా : సర్వమునకు ఆధారమైనవాడు

485. కృతలక్షణః : శంఖ చక్రాంకితులగు భక్తులచే తెలియబడువాడు

486. గభస్తి నేమిః : వేయి అంచులు గల చక్రమును ధరించినవాడు

487. సత్త్వస్థః : శరణాగతులు అందరిలోనూ ఉన్నవాడు

488. సింహః : సింహపరాక్రముడు, తనభక్త విరోధులను హింసించువాడు

489. భూత మహేశ్వరః : సర్వభూతములకు ప్రభువు

490. ఆదిదేవః : ఇంకొక ఆది లేని భగవానుడు, బ్రహ్మలకు భగవానుడు

491. మహాదేవః : బ్రహ్మాదులకు భగవానుడు

492. దేవేశః : దేవదేవుడు

493. 1.దేవ భృత్ : దేవతలను భరించువాడు

2.గురుః : బ్రహ్మాదులకు తన అధికారములను దెల్పు జ్ఞానోపదేష్ట లోకమునకు ఆదిగురువు.

| | | |
|---|---|---|
| 494. ఉత్తరః | : | ఆపదలను తొలగించువాడు |
| 495. గోపతిః | : | సమస్త వేద వాక్కులకు పతి |
| 496. గోప్తా | : | సమస్త విద్యలను సంరక్షించువాడు |
| 497. జ్ఞానగమ్యః | : | జ్ఞానము చేతనే తెలియబడినవాడు |
| 498. పురాతనః | : | సృష్టికి పూర్వమే ఉన్నవాడు |
| 499. శరీర భూత భృత్ | : | తనకు శరీరములుగానుండు తత్వములను శ్రీహయగ్రీవరూపము లో భరించువాడు |
| 500. భోక్తా | : | హవ్య–కవ్యము లను భుజించువాడు. దేవ సంబంధము హవ్యము, పితృదేవ సంబంధికవ్యము |
| 501. కపీంద్రః | : | రామావతారము నందు వానర దేవతలకు ప్రభువైనవాడు |
| 502. భూరిదక్షిణః | : | యజ్ఞసమయములలో విశేషముగా దక్షిణలు ఇచ్చువాడు |
| 503. సోమపః | : | యజ్ఞములయందు సోమ రసమును స్వీకరించువాడు |
| 504. అమృతపః | : | దేవతలకు అమృతము పంచిన వాడు |
| 505. సోమః | : | చంద్రరూపమున ఔషధులను పోషించువాడు |
| 506. పురుజిత్ | : | అనేక మందిని జయించినవాడు |
| 507. పురుసత్తమః | : | ఉత్తములలో ఉత్తముడు |
| 508. వినయః | : | భక్తులకు వినయము ఇచ్చువాడు |
| 509. జయః | : | ఆశ్రితులచే జయింపబడిన వాడు |
| 510. సత్యసంధః | : | చేసిన ప్రతిజ్ఞలునిలుపు కొనువాడు |
| 511. దాశార్హః | : | దశార్హుడనువాని వంశమున యదువంశమున పుట్టినవాడు, శ్రీకృష్ణుడు |
| 512. సాత్వతాంపతిః | : | యదు కులమునకు ప్రభువు |
| 513. జీవః | : | క్షేత్రజ్ఞ రూపమున ప్రాణధారణ చేయువాడు |
| 514. వినయితాః | : | 1. భక్తులను బుజ్జగించి కాపాడువాడు |
| సాక్షి | : | 2. జీవుల కర్మగతులను సాక్షీమాత్రముగ పరిశీలించువాడు |

515. ముకుందః : ముక్తి నొసంగువాడు

516. అమితవిక్రమః : భక్తులకు తానే ఆధారశక్తి అయిన వాడు

517. అంభోనిధిః : లోకోద్ధరణకు ఆదికూర్మమైనవాడు

518. అనంతాత్మ : ఆదిశేషునకు అంతరాత్మ అయిన వాడు

519. మహోదధిశయః : ప్రళయమున సముద్రములో అనంతునిపై శయనించినవాడు

520. అంతకః : ప్రళయ కాలమున సర్వమును అంతము చేయువాడు

521. అజః : ప్రళయానంతరము అప్పుడు తిరిగి అవతరించువాడు

522. మహర్హః : 1. ప్రణవముచే పూజింప బడువాడు
2. ముక్తి ప్రదాతయై విశేష పూజకు అర్హుడు

523. స్వాభావ్యః : నిరంతరము స్వరూప జ్ఞానముతో విరాజిల్లువాడు

524. జితామిత్రః : శత్రువులను జయించినవాడు

525. ప్రమోదనః : భక్తులకు శాశ్వతానందము నసగువాడు

526. ఆనందః : ఆనందమే తన స్వరూపముగా కలవాడు

527. నందనః : సర్వులకు ఆనందము నొసగువాడు

528. నందః : ఆనందము నొసగు పదార్థములను తనలోనే గలవాడు

529. సత్యధర్మా : శరణాగతరక్షణమనెడి స్వధర్మమును విధిగా ఆచరించువాడు

530. త్రివిక్రమః : మూడడుగులచే ముల్లోకములు వ్యాపించినవాడు

531. మహర్షిః- : వేదవిదుడై తల్లి దేవహూతికి తత్త్వముతెలిపిన
కపిలాచార్యః : కపిలమునిగా అవతరించినవాడు

532. కృతజ్ఞః : భక్తుల తప్పులను మన్నించువాడు

533. మేదినీ పతిః : కపిలరూప ధారియై సదా భూమిని భరించిన వాడు

534. త్రిపదః : ఊర్ధ్వ త్రిపాత్ పురుషుడు

535. త్రిదశాధ్యక్షః : జీవులనుభవించు జాగ్రస్వప్న సుషుప్త్య అవస్థలకు సాక్షి

| | |
|---|---|
| 536. మహాశృంగః | : వరాహావతారమున భూమిని కొమ్మున దాల్చిన వాడు |
| 537. కృతాన్త కృత్ | : 1. ప్రళయ కాలమున విశ్వమును నాశనము చేయువాడు.<br>2. మృత్యుదేవతను కూడా నశింపచేయగల వాడు.<br>3. హిరణ్యాక్షుని పాలిటి యముడు |
| 538. మహావరాహః | : జగత్తు ఉద్ధరించిన యజ్ఞవరాహరూపి |
| 539. గోవిందః | : వేదవిదుడు |
| 540. సుషేణః | : భక్త వశీకరణకు తగిన ఆయుధములు కలవాడు |
| 541. కనకాంగదీ | : 1. పంచోపనిషణ్మయమగు అనేక దివ్యాభరణములు గలవాడు.<br>2. బంగారు భుజ కీర్తులు, హస్త పాదాభరణములు కలవాడు |
| 542. గుహ్యః | : 1. పంచోపనిషణ్మయమగు దివ్యదేహముచే దాచబడినవాడు<br>2. అతి రహస్యము లయన ఉపనిషత్ వాక్యముల చేతనే తెలియబడు దివ్యమంగళ విగ్రహధారి |
| 543. గభీరః | : జ్ఞాన, ఐశ్వర్య, బల వీర్యాది గుణములచేత మిగుల గంభీరుడైన వాడు. |
| 544. గహనః | : అపరిచ్ఛేద్యతచే అగ్రాహ్యుడు, తేలికగా లోనికి ప్రవేశింప శక్యము కానివాడు. |
| 545. గుప్తః | : పూర్వాచార్యులచే గుప్తముగా రక్షింపబడినవాడు |
| 546. చక్ర గదాధరః | : చక్రగదాది దివ్యాయుధ ధారి (చక్రము మనస్తత్వమును, గద బుద్ధి తత్త్వమును సూచించును) |
| 547. వేధాః | : తన దివ్య విభవమును భక్తులకు ఇచ్చువాడు |
| 548. స్వాంగః | : 1. సృష్టి కార్యాదులను తనంతతానే నిర్వహించువాడు<br>2. సుందరములగు అవయవములతో శోభిల్లువాడు |
| 549. అజితః | : 'అపరాజిత' అను వైకుంఠనాథుడు. |

550. కృష్ణః : నీలమేఘశ్యాముడు

551. దృఢః : కుతర్కములకు చెలింపని దృఢ ప్రమాణసిద్ధుడు

552. సంకర్షణ/ : సర్వము తన వైపునకు వశీకరణము చేయువాడు

అచ్యుతః : స్వస్థానము నుండి జారనివాడు

553. వరుణః : అంతట ఆవరించినవాడు

554. వారుణః : తనను స్వామిగాతలచిన వారియందుండువాడు

555. వృక్షః : వృక్షము వలె జీవులకు నీడనొసగు విశ్రామస్థానము

556. పుష్కరాక్షః : తామర రేకుల వంటి కనులు కలవాడు

557. మహామనాః : సంకల్ప బలము చేతనే సృష్టి, స్థితి లయలను నిర్వహించు గొప్పమనస్సు కలవాడు

558. భగవాన్ : ఐశ్వర్యము, ధర్మము,యశస్సు, ప్రాభవము, జ్ఞానము, వైరాగ్యము, అను ఆరు లక్షణములను కలిగినవాడు (ఈ ఆరు లక్షణములను భగములందురు)

559. భగహా : భగమును (ఆరు లక్షణములు పైనచెప్పినవి) ప్రళయ కాలమందు తనయందు లీనము చేసికొనువాడు

560. ఆనందీ : ఆనంద స్వరూపుడు

561. వనమాలీ : పంచతన్మాత్ర స్వరూపమగు వైజయంతీమాలను సదా ధరించువాడు

562. హలాయుధః : నాగలి ధరించిన బలభద్రుడు

563. ఆదిత్యః : కశ్యపునకును, అదితికిని కలిగిన వామనుడు

564. జ్యోతిరాదిత్యః : సూర్య మండలములోని జ్యోతి స్వరూపుడగు ఆదిత్యుడు

565. సహిష్ణుః : 1. బ్రహ్మాదుల అపరాధములను సహించువాడు.
2. సుఖ దుఃఖములు, మానావమానములు, శీతోష్ణములు వంటి ద్వందములు నిగ్రహించినవాడు

566. గతి సత్తమః : భక్తులకు ఉత్తమాశ్రయమైన మోక్ష ప్రదాత

567. సుధన్వా : మంగళ కరమగు శార్జమను ధనుస్సు ధరించిన వాడు.

568. ఖండ పరశుః : రుద్రుని పరశువును ఖండించిన వాడు

569. దారుణః : దుష్టులను శిక్షించుటలో కనికరము లేనివాడు

570. ద్రవిణప్రదః : శిష్యులకు శాస్త్రార్థములు దెల్పువాడు

571. దివిస్పృక్ : దివిని తాకు జ్ఞాన నేత్రము కలవాడు

572. 1.సర్వదృక్ : సమస్త పదార్థములను చూచువాడు

2.వ్యాసః : వేదవిభాగము చేసిన వ్యాస మునీంద్రుడు (మునీనామ ప్యహం వ్యాసః- భగవద్గీతః)

573. 1. వాచస్పతిః : దేవతల గురువైన బృహస్పతి

2. అయోనిజః : సరస్వతీ రూపమైన సారస్వత స్వరూపుడు

574. త్రిసామా : త్రివిధ సామ వేద విభాగ మంత్రములచే స్తుతింప బడువాడు. (బృహత్తు–రథంతర–నామదేవ్యము)

575. సామగః : సామవేదమును గానము చేయువాడు

576. సామ : వేదములలో సామ వేదము తానే అయిన వాడు

577. నిర్వాణమ్ : సర్వులకూ మోక్ష స్వరూపుడు

578. భేషజమ్ : భవరోగముల కన్నింటికినీ ఔషధము తానే అయిన వాడు

579. భిషక్ : సంసార మహావ్యాధి నుండి విముక్తి నొసగు వైద్యుడు

580. సన్యాసకృత్ : శ్రేష్ఠమగుసన్యాసాశ్రమము, తద్వారా జ్ఞాన, మోక్ష సాధనము నెలకొల్పినవాడు, దారి చూపువాడు.

581. శమః : మనోనిగ్రహము, ఇంద్రియ నిగ్రహము మోక్ష సాధనకు కావలెనని శాసించిన వాడు

582. శాన్తః : గొప్పమహిమయున్నను శాంతుడై యుండువాడు

583. నిష్ఠా : మహాపురుషుల హృదయములందు స్థిరముగ నివసించువాడు

584. శాన్తిః : భక్తులు తనను అనుభవించునపుడు ఇతరములను మరపించువాడు.

585. పరాయణమ్ : సకల భూతములకు పరమగతి ఆశ్రయముగా ఉన్నవాడు

586. శుభాంగః : అష్టాంగ యోగములనుపదేశించు వాడు.

587. శాన్తిదః : సాయుజ్య రూపశాంతిని ప్రసాదించువాడు.

588. స్రష్టా : సకలభూత సృష్టి తానే ప్రారంభించిన వాడు

589. కుముదః : భూమి పైయున్న దుర్జనులను శిక్షించి, భూమికి ఆనందము నొనర్చువాడు

590. కువలేశయః : దేహమే ఆత్మయను కొను వారిని అట్లే యుంచువాడు

591. గోహితః : గోవులను రక్షించువాడు

592. గోపతిః : భూదేవికి భర్త, స్వర్గమునకు నాధుడు

593. గోప్తా : 1. మాయ యందు గుప్తముగా ఉన్నవాడు
2. భూ సంరక్షకుడు, కర్మఫల రక్షకుడు

594. వృషభాక్షః : ధర్మమే నేత్రములుగా కలవాడు

595. వృషప్రియః : ధర్మ ప్రియుడు

596. అనివర్తీ : సంసారము నుండి ప్రవృత్తి పరులను మరలింపని వాడు

597. నివృత్తాత్మా : విషయేంద్రియ భోగములకు దూరమైన వారికి ఆత్మ

598. సంక్షేప్తా : ప్రళయకాలమున విశాల ప్రపంచమును, సర్వ భూతములను తనయందే సంక్షిప్తపరచువాడు

599. క్షేమకృత్ : శరణువేడిన భక్తుల యోగక్షేమములు చూచువాడు

600. శివః : నామోచ్చారణ మాత్రముననే శుభములు చేకూర్చి, పునీతుల కావించువాడు, సర్వమంగళకరుడు.

601. శ్రీవత్సవక్షా : తన వక్షఃస్థలమున శ్రీవత్స యనుగుర్తు కలవాడు

602. శ్రీవాసః : లక్ష్మీదేవి నివాసముగా కలిగినవాడు

603. శ్రీపతిః : క్షీరసాగర మధనమున పుట్టిన లక్ష్మి వరించినవాడు

604. శ్రీమతాం వరః : లక్ష్మీ కటాక్ష పాత్రులగు బ్రహ్మాదులకంటే శ్రేష్టుడు

605. శ్రీదః : లక్ష్మికి ప్రేమ రసమనెడి సంపదనొసంగిన వాడు

606. శ్రీశః : లక్ష్మీదేవికి భర్త

607. శ్రీనివాసః : లక్ష్మీదేవికి ఆధారమైనవాడు

608. శ్రీనిధిః : లక్ష్మికి నిధివంటి వాడు

609. శ్రీవిభావనః : లక్ష్మీదేవి సంబంధముచే సుప్రసిద్ధుడు

610. శ్రీధరః : లక్ష్మీదేవిని ధరించినవాడు

611. శ్రీకరః : తనకు తగినరూపంలో లక్ష్మీదేవిని అవతరింప చేసుకొనేవాడు

612. శ్రేయః : సర్వశ్రేయస్సులు కలిగించువాడు

613. శ్రీమాన్ : సకల వైభవములు, సమస్త భోగ భాగ్యములు, సకల విభూతులు, సకల సద్గుణములు, సర్వ శక్తులు, సర్వ నిధులు కలిగినవాడు

614. లోకత్రయాశ్రయః : త్రిలోకవాసులకు ఆశ్రయమైనవాడు, సంరంక్షించువాడు.

615. స్వక్షః : సుందరములు, మనోజ్ఞములు, మంగళ కరములు, ప్రశాంత ప్రసన్నములు అగు నేత్రములతో శోభిల్లు వాడు

616. స్వంగః : మంగళకరమైన అవయవములు కలవాడు

617. శతానందః : అసంఖ్యాకములైన దివ్యరూపములుగా సకల భూతముల యందుండి మహదానందము ప్రసాదించువాడు.

618. నన్దిః : ఆనందమునకు నిధియై, ఆశ్రయించిన భక్తుల క్లేశములను తొలగించి ఆనందము నిచ్చువాడు

619. జ్యోతిర్గణేశ్వరః : తన స్వయంప్రభలచే సూర్య చంద్రుల వంటి సమస్త జ్యోతిర్గణములను ప్రకాశింప చేయుచున్నవాడు.

620. విజితాత్మా : తనను ఆశ్రయించిన వారికి వశమైనవాడు

621. విధేయాత్మా : భక్తులచే విధింపబడు స్వరూపముగలవాడు

622. సత్కీర్తిః : ఋజువైన గొప్ప కీర్తికలవాడు

623. ఛిన్న సంశయః : తనను పొందుటలోగల సంశయమును ఛేదించువాడు

624. ఉదీర్ణః :
1. అందరును చూచునట్లు రామ, కృష్ణాది రూపములతో అవతరించినవాడు
2. సర్వ భూతముల కంటెను పరమాధిక్యము గలవాడు.

625. సర్వతశ్చక్షుః : అందరి నేత్రములను తనయందే లగ్నముచేసుకొన గలిగినవాడు

626. అనీశః : భక్త పరతంత్రుడు

627. శాశ్వతస్థిరః : నిత్యుడు, స్థిరమైన సర్వాధారుడు

628. భూశయః : భూమిపై శయనించిన శ్రీరాముడు (రావణ సంహారార్థమై లంకకు పోవునపుడు)

629. భూషణః : అనేక అవతారములలో భూమిని అలంకరించిన వాడు

630. భూతిః : సకల విభూతులకు నిలయమైనవాడు

631. విశోకః : లోకనాథుడగుటచే శోకములేనివాడు, భక్తులకు అనాథలమనుచింతను తీర్చువాడు

632. శోకనాశనః : సకల దుఃఖములను తొలగించువాడు

633. అర్చిష్మాన్ : భక్తుల బాహ్యాంతర నేత్రములు తెరపించు దివ్యతేజస్సు గలవాడు

634. అర్చితః : అర్చావతారుడై సేవింపబడువాడు

635. కుంభః : తన సౌందర్యము వలన భక్తులచే కామింపబడువాడు.

636. విశుద్ధాత్మ : పరిశుద్ధమైన దివ్యాత్మ కలవాడు

637. విశోధనః : తన భక్తుల పాపములను శోధన చేయువాడు

638. అనిరుద్ధః : శత్రువులెవ్వరి చేతనూ నిరోధింపబడనివాడు. అనిరుద్ధ స్వరూపుడు

639. అప్రతిరధః : తనకు ప్రతిపక్షమే లేనివాడు.

640. ప్రద్యుమ్నః : ప్రద్యుమ్న వ్యూహము తనదిగా అయిన పురుషోత్తముడు

641. అమిత విక్రమః : 1. అమితమైన పరాక్రమము కలవాడు
2. యమునాతీర్థంబున నుండు త్రివిక్రముడు

642. కాలనేమినిహా : 1. కాలనేమి అను రాక్షసుని సంహరించినవాడు
2. కాలాతీతుడు

643. వీరః : మహావీర సంపన్నుడు

644. శౌరిః : 'శూర' వంశమున శౌరిగా జన్మించినవాడు (కృష్ణుడు)

645. శూరజనేశ్వరః : శూరులగు సుగ్రీవాదులకు ప్రభువు

646. త్రిలోకాత్మా : 1. మూడులోకములకును ఆత్మయై, ఆధారమై ఉన్నవాడు
2. మగధ దేశమున నుండు త్రిలోకనాధుడు.

647. త్రిలోకేశః : 1. ప్రాగ్జ్యోతిషమందుండు విశ్వేశ్వరుడు
2. త్రిలోకములకు ఈశుడు (ప్రభువు)

648. కేశవః : 1. తన కిరణరూపములతో విశ్వమునంతయు ప్రకాశింపచేయు సర్వాంతర్యామి
2. మధురలోను కాళీక్షేత్రమందు నుండు కేశవుడు.

649. కేశిహా : అశ్వరూపమున వచ్చిన 'కేశి' అను రాక్షసుని సంహరించిన వాడు

650. హరిః : సంసార బంధనములు, వాటి మూలమైన అజ్ఞానము– సమూలముగా హరించువాడు, భక్తార్తిహరుడు.

651. కామదేవః : ధర్మార్థకామ మోక్షముల యందు అనురక్తి కలిగిన వారిచే ఆరాధించబడువాడు.

652. కామపాలః : ధర్మబద్ధములగు కోరికలను తీర్చువాడు

653. కామీ : సమస్తకామములు సిద్ధించినవాడు కనుక, వాంఛల కన్నిటికీ అతీతుడు

654. కాన్తః : మనోహరమైన సౌందర్యము కలవాడు

655. కృతాగమః : వేదశాస్త్రాదుల నిర్మాత, సకల విద్యాప్రదాత

656. అనిర్దేశ్యవపుః : వర్ణించుటకు వీలులేని శరీరము కలవాడు. నిరాకార సాకారములకు, సగుణనిర్గుణములకు, సత్యాసత్యములకు స్థూల సూక్ష్మములకు అతీతుడు

657. విష్ణుః : భూమ్యాకాశముల యందంతటను నిండి దివ్య కాంతి పుంజములతో వ్యాపించినవాడు

658. వీరః : భక్తులకు హానిచేయు వీరుల గర్వమణచువాడు

| | | |
|---|---|---|
| 659. అనన్తః | : | దేనిచేతను పరిచ్ఛేదము పొందనివాడు- అనంతుడు, ఆదిశేషుడు |
| 660. ధనంజయః | : | ధనము కంటెను కోరదగినవాడు |
| 661. బ్రహ్మణ్యః | : | బ్రహ్మమునకు భర్త |
| 662. బ్రహ్మకృత్ | : | బ్రహ్మమునకు కర్త |
| 663. బ్రహ్మకృత్ | : | సృష్టికర్త అయిన చతుర్ముఖబ్రహ్మ తానే ఆయినవాడు |
| 664. బ్రహ్మ | : | మిక్కిలి స్థూలముగాను, అంతటను విస్తరించియుండి సత్యజ్ఞానాది లక్షణములుకల పరబ్రహ్మస్వరూపుడు |
| 665. బ్రహ్మవివర్ధనః | : | తపస్సు మొదలగు ధర్మములను వృద్ధిచేయువాడు |
| 666. బ్రహ్మవిత్ | : | వేదవిదుడు |
| 667. బ్రాహ్మణః | : | వేదములలో ఉన్నది ఇదేయని చెప్పగల బ్రాహ్మణుడు తానే అయిన వాడు (ఈ క్రింది సప్తవిధ లక్షములు కలవాడే బ్రాహ్మణుడు. 1.శమము 2.దమము 3.తపస్సు 4.శౌచము 5.ఓర్పు 6.ఋజు ప్రవర్తనము 7.శాస్త్ర జ్ఞానము 8.అనుష్ఠాన వేదాంతము 9.భగవద్విశ్వాసము) |
| 668. బ్రహ్మీ | : | సర్వాధికారి |
| 669. బ్రహ్మజ్ఞః | : | బ్రహ్మతత్త్వము నెరింగినవాడు |
| 670. బ్రాహ్మణప్రియః | : | బ్రాహ్మణ లక్షణములు కలవారియెడల ప్రియముగా నుండువాడు |
| 671. మహాక్రమః | : | తన వద్దకు జీవులు చేరుటకు తగిన చక్కని మెట్లను ఏర్పరచినవాడు |
| 672. మహాకర్మా | : | జగత్తును సృష్టించుట, పోషించుట, లయింపచేయుట వంటి అత్యద్భుత దివ్యకర్మలు చేయువాడు. |
| 673. మహాతేజాః | : | తన స్వయం జ్యోతితో అజ్ఞానమును తొలగించు మిక్కిలి తేజస్సు కలవాడు. |
| 674. మహోరగః | : | 1. భక్తుల హృదయమందుండు అజ్ఞానము పోగొట్టువాడు<br>2. మహా సర్పము- సర్పములలో వాసుకి తానే అయినవాడు. |

675. మహాక్రతుః : 1. ఉన్నతమైన యజ్ఞము తానే అయినవాడు
2. అహంకార త్యాగమను క్రతువుచే ప్రసిద్ధుడు.

676. మహాయజ్వా : అనేక మహాయజ్ఞములను ఆచరించుయాజకులు గలవాడు.

677. మహాయజ్ఞః : భక్తిప్రధానమైన జ్ఞానయజ్ఞము తన స్వరూపముగా గలవాడు, భక్తులకు లభ్యుడు

678. మహాహవిః : జీవాత్మయే గొప్ప హవిస్సుగా గలవాడు

679. స్తవ్యః : అందరిచే స్తోత్రము చేయదగువాడు

680. స్తవప్రియః : భక్తి, ప్రేమ, శ్రద్ధతో చేసిన స్తోత్రములను ప్రీతితో స్వీకరించువాడు

681. స్తోత్రమ్ : సకల స్తోత్రములు తానే అయినవాడు

682. స్తుతిః : స్తుతించుట కూడా భగవత్ స్వరూపం తానే అయిన వాడు

683. స్తోత్రా : భక్తితో స్తుతించువారు భగవత్ స్వరూపులై, అందరునూ తానే అయిన వాడు

684. రణప్రియః : దుష్టశిక్షణకు, శిష్టరక్షణకు, ధర్మసంరక్షణకు యుద్ధము చేయుటకు ఇష్టపడువాడు

685. పూర్ణః : సకల సిద్ధులతోను, సర్వవిభూతులతోను, సర్వశక్తులతోను పరిపూర్ణుడు

686. పూరయితా : తన్నాశ్రయించిన వారలను పరిపూర్ణులను కావించువాడు

687. పుణ్యః : తన పవిత్ర నామము వినినంతనే ప్రార్థించినవారికి సాయము చేయు పుణ్యుడు

688. పుణ్యకీర్తిః : భక్తులకు సత్కీర్తి కలిగించువాడు

689. అనామయః : సంసార రోగమును తొలగించువాడు

690. మనోజవః : మనస్సు వంటి వేగము కలవాడు– ఆ వేగముతో భక్తుల కాపాడువాడు

691. తీర్థకరః : సకలగంగాది పుణ్యతీర్థములకు పవిత్రత కలిగించువాడు

692. వసురేతా : తన అవతారములకు దివ్యతేజస్సే కారణమైనవాడు

693. వసుప్రదః : ధనము (అష్ట ఐశ్వర్యములు)ను పంచిపెట్టువాడు

694. వసుప్రియః : దేవకీ వసుదేవుల ప్రియపుత్రుడు

695. వాసుదేవః : 1. వసుదేవ సుతుడు
2. సర్వ భూతములయందు వసించు దేవుడు

696. వసుః : తనలో సర్వ సృష్టిని కలిగియున్నవాడు,
సర్వ సృష్టిలో తాను నివసించువాడు

697. వసుమనాః : యజ్ఞయాగాదులందు హోమము చేయు పదార్థములు భగవత్ స్వరూపములు తానే అయినవాడు.
వసుదేవుని యందు తండ్రి కావలెనని మనస్సు నుంచినవాడు

698. హవిః : వసుదేవునిచే నందయశోదల దరికి గొనిపోబడిన వాడు

699. సద్గతిః : సత్పురుషులకు, బహ్మవిదులకు గతియైనవాడు

700. సత్కృతి : సత్కర్మలు చేయువాడు (సృష్టి, పాలన, లయము)

701. సత్తా : సర్వ పదార్థములకు ఆధారమైనవాడు

702. సద్భూతి : అద్భుతమైన, మంచి విభూతులతో నిండియున్నవాడు.

703. సత్పరాయణః : సత్పురుషులు చేరగల దివ్య నిలయము తానే అయినవాడు

704. శూరసేనః : శూరులైనవారు తన సేనయందున్నవాడు (హనుమంతుడు, సుగ్రీవుడు, అంగద జాంబవత, విభీషణాదులగు మహావీరులు శ్రీరాముని సేనయందున్నటుల)

705. యదుశ్రేష్ఠః : యాదవుల యందు శ్రేష్ఠుడు అయిన శ్రీకృష్ణుడు

706. సన్నివాసః : సజ్జనులైన భక్తులకు నివాసము అయినవాడు (గీతలో పేర్కొనబడిన భక్తుని లక్షణములు 1.అమానిత్వము 2.అదంభిత్వము 3.అహింస 4.ఓర్పు 5.ఋజు వర్తనము 6.పెద్దలసేవ 7.శుచిత్వము 8.స్థైర్యము 9.ఇంద్రియ నిగ్రహము 10. ఇంద్రియ విషయముల యందు విరక్తి

11. అహంకార రాహిత్యము 12. జన్మమృత్యుజరా వ్యాధుల యందు దుఃఖములను తలచుట 13. సంగరాహిత్యము 14. పుత్రదారగృహాదుల యందు మమకారము లేకుండుట 15. నిశ్చలమనస్సు 16. భగవద్భక్తి 17. ఏకాంత వాసము 18. దుష్టజనుల నుండి దూరముగా నుండుట 19. నిత్యము దైవ చింతనము 20. మోక్షాపేక్ష)

707. సుయామునః : యమునాతీర వాసులతో (దేవకీ వసుదేవులు, యశోద నందగోపులు, బలరాముడు, గోపులు, గోపికలు) కూడి ఉన్న శ్రీకృష్ణుడు

708. భూతా వాసః : సర్వభూతములయందుండెడి వాడు

709. వాసుదేవః : వసుదేవసుతుడు
2. తన మాయచే సమస్త లోకములను కప్పి పుచ్చువాడు

710. సర్వాసు నిలయః : సమస్త ప్రాణులకు నిలయమై ప్రాణశక్తి ప్రసాదించువాడు

711. ఆనలః : అపారమైన, అనంతమైన శక్తులు ఐశ్వర్య వైభవాది దివ్య విభూతులు కలవాడు

712. దుర్పహా : 1. దుష్టుల దర్పమును అణుచువాడు
2. యాదవులకు మధుపాన గర్వము నొసగిన వాడు

713. దర్పదః : సన్మార్గమున నడుచువారికి గౌరవము, సత్కీర్తిని, ప్రతిష్ఠను కలిగించువాడు

714. దృప్తః : 1. దుష్టుల గర్వము అణచుటకు వారితో గర్వితుడుగా ప్రవర్తించువాడు
2. సచ్చిదానందమగు తన స్వరూపముతో ఎల్లెడలా ఎల్లప్పుడూ ఉండువాడు

715. దుర్ధరః : సామాన్యులకు అలవికాని వాడు. అత్యంత శ్రద్ధతో, సాధనతోనే సులభుడు. సాధనకు కావలసిన చతుష్టయ సంపత్తి 1. నిత్యానిత్య వస్తు వివేకము 2. ఇహాముత్ర ఫలభోగవిరాగము 3. శమాది షట్క సంపత్తి 4. ముముక్షత్వము

716. అపరాజితః : అపజయము లేనివాడు

717. విశ్వమూర్తిః : విశ్వమంతయు భగవత్ స్వరూపం తానే అయి ఉన్నవాడు

718. మహామూర్తిః : విశ్వమే మూర్తిగా కలవాడు

719. దీప్తమూర్తిః : ప్రతి వస్తువు నందు ప్రకాశించు తేజస్సు కలవాడు

720. అమూర్తిమాన్ : రూప రహితుడు అయిన పరబ్రహ్మము

721. అనేకమూర్తిః : అనేకమూర్తులను దాల్చినవాడు

722. అవ్యక్తః : ఇదియని వ్యక్తముచేయ నలవికానివాడు

723. శతమూర్తిః : అసంఖ్యాక రూపములతో ఉన్న పరబ్రహ్మ

724. శతాననః : అనేక ముఖములతో, అనేక రూపములు కలవాడు

725. ఏకః : అద్వితీయుడు

726. నైకః : ఒక్కటి కాని రూపము అనేక రూపములు కలవాడు

727. సవః : సోమరసము ఉత్పన్నము చేయు యజ్ఞరూపుడు

728. కః : ఆనంద స్వరూపుడు

